www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
22 జూలై 2023
సంపుటి:1 సంచిక:272

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## మరో 24 గంటలు భారీ వర్షాలు

- హైదరాబాద్ ప్రజలకు వాతావరణశాఖ అలర్ట్..
- అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ సూచన

2





# వానలతో జరభద్రం

వరద రోడ్లపై నిలవకుండా చర్యలు తీసుకోండి..

కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయండి

అలసత్వం వహించొద్దు

వివిధ శాఖల అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష

**హైదరాబాద్ విశాల భారతి:** రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతుండటంపై సీఎం కేసీఆర్ అలర్ట్ అయ్యారు. వరద రోడ్లపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కంట్రోల్స్ రూమ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వరద నీటితో పలు ప్రాంతాలు జలాశయాల్లా మారిపోయాయి. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోందని మొదటి ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోనూ వర్షాలతో వరద నీరు రోడ్లపై నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ వర్షాలపై శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సీఎస్ శాంతి కుమారి, పలు శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వర్షాలు, నీటి పారుదల, ఆర్థిక, బీసీ శాఖలు, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ శాఖలపై సీఎం కేసీఆర్ సమీక్ష జరిపారు. ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు చేయాలని, ధాన్యం ఉత్పత్తి మేరకు ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై సీఎం కేసీఆర్ చర్చించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వరద నీరు రోడ్లపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంతో పాటు, కలెక్టరేట్లో, ఎమ్మార్వో ఆఫీసులలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసింది. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను, ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూం సహా హెలీకాప్టర్లు సంబంధిత సహాయకచర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు, భద్రాచలంలో సహాయక చర్యలకు ఏర్పాట్లపై కేసీఆర్ సమీక్షించారు. మరోవైపు గురువారం ఒక్కరోజు అత్యధికంగా 34.5 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం కురిసింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, హనుమకొండ, భువనగిరి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.





# ఖబడ్దార్ కేసీఆర్..

- బీఆర్ఎస్ పార్టీని 'ఫాంహౌజ్ అరెస్టు' చేసే సమయం ఆసన్నమైంది
- కుటుంబ, అవినీతి సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉధృతం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే...
- తెలంగాణకు మేం ఏం చేశామో..
- 3 గంటలపాటు ప్రజంటేషన్ ఇచ్చాం.. ఇప్పటి వరకు దానిపై సమాధానం లేదు
- 4వసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి
- తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రానున్నది వస్తుంది.
- బీఆర్ఎస్, కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయం
- ఆట మొదలైంది.. BRSను ఓడించాలని తెలంగాణ ప్రజలు ఫిక్స్ అయ్యారు
- అమరవీరుల ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటే మా లక్ష్యం.

**హైదరాబాద్ - విశాలభారతి :**

ఖబడ్దార్ కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని 'ఫాంహౌజ్ అరెస్టు' చేసే సమయం ఆసన్నమైంది కేంద్ర మంత్రి ,నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.మేము మీకు, మీ కుటుంబానికి బానిసం కాదు.. వేల కోట్ల రూపాయల దోపిడీ చేస్తే.. ఎవరూ మాట్లాడొద్దా? పేదలకు ఇండ్లు ఇస్తానని ఇవ్వకుంటే.. మేం మాట్లాడొద్దా? అని ఆయన ప్రశ్నించారు. దళితులకు మూడెకరాలు, కేజీ టు పీజీ ఏమైంది? పక్క రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కడితే కేసీఆర్కు సోయి లేదు. ఆయన మాత్రం.. నిజాం లెక్క భవనం కట్టుకొని బాత్రూంకు బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు పెట్టుకున్నాడని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని.. కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నది.కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు పదెకరాల భూమి బీఆర్ఎస్ ఎందుకు ఇచ్చింది?రాష్ట్రపతి ఎన్నికల్లో గిరిజన బిడ్డను అభ్యర్థిగా పెడితే.. కేసీఆర్ కాంగ్రెస్కు మద్దతు ఇచ్చారని అన్నారు. మేము కాంగ్రెస్, బీఆర్ఎస్తో ఎప్పుడూ కలవలేదు.. భవిష్యత్తో కలువం. మా పోరాటం ఎప్పుడూ అవినీతి, కుటుంబ పార్టీలపైనే..తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందనే దానిపై మూడు గంటల పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే.. దానికి ఇప్పటి వరకు సమాధానం లేదు.నేను కార్యకర్తలను కోరుతున్నా.. అడుగడుగునా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవాలి, నిలదీయాలని రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీల్లో దేనికి ఓటేసినా.. మూడు ముక్కల పార్టీకి వేసినట్లే అని పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బీజేపీ. లక్ష మంది అసదుద్దీన్ ఓవైసీలు, లక్ష మంది కేసీఆర్లు, లక్షమంది రాహుల్ గాంధీలు వచ్చినా.. 2024లో మోడీ నేతృత్వంలోని బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఈ దేశ ప్రజలు మోడీ లాంటి సమర్థనాయకత్వం కోరుకుంటున్నారు.గతంలో ఎవరూ

..మిగతా 2 లో



## వరదల సహాయక చర్యల్లో పాల్గొనండి


- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ విశాలభారతి:** గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ సమయంలో ప్రజలు పడుతున్న వరద కష్టాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలుపంచుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు అన్ని జలమయమయ్యాయని ప్రజలు వరద నీటితో చాలా కష్టాలు పడుతున్నారని ఆయన అన్నారు. ఇళ్లలోకి నీరు చేరి, వరదలతో ముంపునకు గురై ప్రజలు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేక, పిల్లలకు పాలు, ఆహార పదార్థాలు కూడా ఇవ్వలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, వారికి అండగా ఉండి వారి ఇబ్బందులను పరిష్కరించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు వెంటవెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

మణిపూర్ సంఘటనపై రెండో రోజు కూడా నిరసనలు

చర్చించాలని పట్టు బట్టిన ప్రతిపక్షాలు

సభ సోమవారానికి వాయిదా



# అట్టుడికిన పార్లమెంట్

**న్యూ ఢిల్లీ - విశాలభారతి:**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా రెండో రోజు మణిపూర్ మంటలు ఆగలేదు. ప్రారంభమైన కాసేపటికే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. మణిపూర్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడటంతో ఎగువ, దిగువ సభలను వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు లోక్ సభ ప్రారంభంకాగానే మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. వెల్ లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ హింస, తాజా అంశాలపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని కార్యకలాపాలనూ పక్కనపెట్టి.. మణిపూర్ అంశంపై మాత్రమే సుదీర్ఘంగా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో

..మిగతా 2 లో




## నేటి నుంచి 'దోస్త్' సెల్ఫ్ రిపోర్టింగ్

ఈనెల 26వ తేదీ వరకు చాన్స్

ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు ఈనెల 26 నుంచి

2





## ప్రతివాదుల వాదనలు వినాలి

రాహుల్ అనర్హత వేటు కేసులో సుప్రీం నిర్ణయం

పూర్ణేశ్ మోడీ, గుజరాత్ సర్కారు నోటీసులు

2

## గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించండి

లోక్‌సభలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**న్యూఢిల్లీ -విశాల భారతి:.**

విజయవాడ జాతీయ రహదారికి సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలంటూ కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం లోక్‌సభలో రూల్ 377 ప్రకారం ఎంపీ ప్రత్యేకంగా ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్ = విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65)ను ఆరు వరుసలుగా విస్తరించాలని చాలా కాలంగా కోరుతున్న విషయాన్ని ఎంపీ కేంద్రం దృష్టికి తీసుకొచ్చారు. న్యాయపరమైన చిక్కులతో విస్తరణ పనులకు ఆటంకం కలుగుతోందని, కేవలం ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ వరకు మాత్రమే ఆరు వరుసల పనులు జరుగుతున్నాయని, మల్కాపూర్ నుంచి వి



జయవాడ వరకు ప్రస్తుత హైవేకు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని కోరుతున్నట్లు కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్ విజయవాడ మార్గంలో ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు మంజూరు చేయాలని కేంద్రానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.



# మరో 24 గంటలు భారీ వర్షాలు

**హైదరాబాద్ విశాల భారతి తమ్మి:** నగర ప్రజలను వర్షం ఇప్పట్లో వదిలిపెట్టేలా లేదు. మరో 24 గంటలు హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నగరప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది.హైదరాబాద్ తో పాటు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మరో 24 గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. వరదలు, చెట్లు కూలడం వంటి సమస్యలపై ఫిర్యాదుకు జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్ నంబర్ 040211 11111, 90001 13667కు ఫోన్ చేయాలని సూచించారు.

**తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన..**

మరో 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కోస్తాంధ్ర ఒడిశాను ఆనుకుని అల్పపీడన ప్రాంతం ఏర్పడినట్లు తెలిపింది. దీని ప్రభావంతో ఏపీ, తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ, కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈనెల 25 వరకు మోస్తరు నుంచి విస్తారంగా జల్లులు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# ప్రతివాదుల వాదనలు వినాలి

**న్యూ ఢిల్లీ - విశాలభారతి:**

దొంగలందరికీ మోడీ ఇంటిపేరు ఉందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించిన కేసులో సుప్రీం కోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. గుజరాత్ కోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని రాహుల్ వేసిన పిటీషన్‌పై స్పందిస్తూ పూర్ణేశ్ ఈశ్వర్‌భాయ్ మోడీతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. జస్టిస్ బీఆర్ గవాయి, ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆ కేసులో మళ్లీ ఆగస్టు 4వ తేదీన విచారణ ఉంటుందని సుప్రీం తెలిపింది. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు సూచించింది. జస్టిస్ గవాయి ఈ కేసు విచారణ నుంచి తప్పుకోవాలని భావించారు. తన తండ్రి, సోదరుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, కావాలంటే తాను ఈ కేసు నుంచి తప్పుకుంటానని, దీనిపై మీరు ఎటువంటి నిర్ణయాన్ని అయినా తీసుకోవచ్చు అని జస్టిస్ గవాయి తెలిపారు. అయితే ఈ కేసులో విచారణ చేపట్టేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని న్యాయవాది సింఘ్వీ తెలిపారు. ఆ తర్వాత బెంచ్ నోటీసులు జారీ చేసింది.

రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ వాదిస్తున్నారు. రాహుల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన తన పిటీషన్‌లో కోరారు. 111 రోజుల నుంచి మా పిటీషనర్ వేదనకు గురవుతున్నాడని, ఇప్పటికే ఓ పార్లమెంట్ సెషన్ కోల్పోయారని, ఇప్పుడు మరో సెషన్‌ను కూడా మిస్ అవుతున్నారని న్యాయవాది తెలిపారు. వయనాడ్ నియోజకవర్గానికి త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తారని, అయితే అనర్హత వేటును రద్దు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని సింఘ్వీ కోరారు. అయితే ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న పూర్ణేశ్ మోదీ, గుజరాత్ సర్కార్ నుంచి వాదనలు వినాల్సి ఉందని కోర్టు తెలిపింది. స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు వంద పేజీలు ఉందని, దాన్ని స్టడీ చేసేందుకు సమయం పడుతుందని సుప్రీం తెలిపింది. 2019 ఎన్నికల ర్యాలీలో కర్నాటకలోని కొలార్‌లో రాహుల్ మాట్లాడుతూ మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేశారు. ఆ కేసులో ఈ ఏడాది మార్చి 23వ తేదీన సూరత్ మెజిస్ట్రేట్ కోర్టు రాహుల్‌పై అనర్హత వేటు ప్రకటించింది.

# నేటి నుంచి 'దోస్త్' సెల్ఫ్ రిపోర్టింగ్

**హైదరాబాద్ విశాల భారతి:** తెలంగాణాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు , భారీ వర్షాల సూచన , అలాగే శుక్ర ,శనివారం ( 21 , 22 ) తేదీల్లో ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిన నేపథ్యంలో జి హెచ్ ఎం సి పరిధిలోని కళాశాలలో దోస్త్ 2023 షెడ్యూల్ ను ఉన్నత విద్య మండలి సవరించింది . దోస్త్ ఫేజ్III సంబంధించి సవరించిన షెడ్యూల్ తేదీలలో రిపోర్ట్ చేయాలనీ విద్యార్థులకు సూచించింది . ఈ మేరకు ఉన్నత విద్యామండలి ప్రధాన కార్యదర్శి కమీషనర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్. ఆర్ . లింబాద్రి ప్రకటించారు . ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ (కళాశాల ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా రుసుము/సీటు రిజర్వేషన్ రుసుము ) థర్డ్ ఫేజ్ విద్యార్థులకు అలాగే ఫేజ్ 1 , 2 , 3 లలో ఆన్ లైన్ లో సీట్ లు నిర్ధారించుకున్న విద్యార్థులు (సెల్ఫ్ రిపోర్టింగ్ ) 26 వ తేదీన రిపోర్ట్ చేయాలని తెలిపారు. అలాగే ఫస్ట్ సెమిస్టర్ తరగతులు 26 వ తేదీన ప్రారంభమవుతాయని పేర్కొన్నారు .దోస్త్2023: ఇంట్రాకాలేజ్ ఫేజ్ షెడ్యూల్ కు సంబంధించి సి సి ఓ టి పి ని కళాశాలలో ఇదివరకే రిపోర్ట్ చేసిన అభ్యర్థుల కోసం) వెబ్ ఆప్షన్ ఎంపిక కోసం 31 వ తేదీన , ఇంట్రాకాలేజ్ ఫేజ్ సీట్ల కు సంబంధించి వివరాలను ఆగష్టు ఒకటవ తేదీన వెల్లడిస్తామని పేర్కొన్నారు



# ఖబడ్దార్ కేసీఆర్..

మొదటిపేజీ తరువాయి

స్థిరంగా ప్రధానిగా లేరు.. కానీ ఇప్పుడు మోడీ నాయకత్వాన్ని ప్రపంచం కోరుకుంటున్నది.తెలంగాణలో ఒక నిశ్శబ్ద విప్లవం రాబోతున్నది.. ఒక తుఫాను రాబోతున్నది. అది బీజేపీకి అనుకూలంగా రాబోతున్నది.సింహం ఒక అడుగు ముందుకు వేసే ముందు... రెండు అడుగులు వెనక్కి వేస్తుంది. తెలంగాణలో బీజేపీ కూడా అంతే.. తెలంగాణలో అనేక ఏండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఆ పార్టీ చేయని అవినీతి, కుట్ర లేదు. బీఆర్ఎస్ పార్టీ కూడా తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో ఇసుక, ల్యాండ్, లిక్కర్ సహా అన్ని మాఫియాలే. ఇప్పుడు రాష్ట్రంలో రావాల్సింది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.అధికారంను అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని శాసించడం దేశానికి ఆదర్శమా కేసీఆర్ ?ముఖ్యమంత్రిని చేస్తానని దళితులను మోసం చేసింది దేశానికి ఆదర్శమా? తొమ్మిదేండ్లుగా గిరిజనులకు అన్యాయం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ గిరిజనులకు రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అందేలా చూస్తాం.మతపరమైన రిజర్వేషన్లను కచ్చితంగా రద్దు చేస్తాం. ఎంఐఎం మెప్పు, మోచేతి నీళ్ల కోసం మతపరమైన రిజర్వేషన్లను కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారు. ఉస్మానియా ఆస్పత్రి వరదల పాలైంది.. ఇపుడు అక్కడ కుర్చీ వేసుకొని కూర్చో కేసీఆర్.తొమ్మిదేండ్లలో యూనివర్సిటీలు కళావిహీనంగా మారాయని ఆమె తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రానున్న రోజుల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా చేయాల్సిన అవసరం ఉన్నదని, ఈ నెల 24వ తేదీన డబుల్ ఇండ్ల కోసం ధర్నాకు పిలుపునిస్తునట్లు తెలియజేశారు.

# అట్టుడికిన పార్లమెంట్


మొదటిపేజీ తరువాయి

సభలో గందరగోళం నెలకొనడంతో.. సభను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ప్రకటించారు.

**నినాదాలు.. నిరసనలు**


పార్లమెంట్లో ప్రతిపక్షాల నినాదాలతో ఉభయ సభలు దద్దరిల్లాయి. మణిపూర్ లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటనతోపాటు.. ఆ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబడటమే కాకుండా నినాదాలు చేస్తూ వెల్లోకి దూసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. దేశాన్ని కుదిపేసిన మణిపూర్ హింసపై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణికం ఠాగూర్ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చి, లోక్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపి కె. కేశవరావు కూడా మణిపూర్ అంశంపై చర్చకు వాయిదా తీర్మాన నోటీసు ఇచ్చారు. అయితే, రెండో రోజు రూల్ 267కింద సభా కార్యక్రమాలను రద్దు చేసి.. మణిపూర్ అంశం గురించి చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. సుదీర్ఘ స్థాయిలో చర్చ చేపట్టేందుకు రూల్ 267 కింద వాయిదా తీర్మానం నోటీసులు జారీ చేస్తారు. అయితే ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రం అంగీకరించినా.. కేవలం రూల్ 176 కింద ఆ అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రూల్ 267కు విపక్షాలు పట్టుపడుతున్నాయి.

## ప్రతిపక్షాలకు శ్రద్ధ లేదు: - రాజనాథ్ సింగ్



మణిపూర్ సమస్యపై చర్చ జరపడంపై ప్రతిపక్షాలకు శ్రద్ధ లేదని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆరోపించారు. ఈ సమస్యలపై చర్చించాలని ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధానమంత్రి సరేంద్ర మోడీ స్వయంగా చెప్పారన్నారు. అయినాసరే , ప్రతిపక్షాలు చర్చకు సిద్ధపడటం లేదని , ఈ సమస్య పట్ల వారికి శ్రద్ధ లేదని అర్థమవుతుందన్నారు.

## మణిపూర్ సిఎం ను బర్తరఫ్ చేయాలి: - మల్లికార్జున్ ఖార్గే



మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ ను బర్తరఫ్ చేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే డిమాండ్ చేశారు. ఈశాన్య మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా పరిగణించి ఉంటే, ముందుగా బీరేన్ సింగ్ ను మణిపూర్ సిఎం పదవి నుంచి తప్పించేవారని ఆయన అన్నారు.



## బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి

# ఫణి రావు మృతి

**హైదరాబాద్ విశాలభారతి:** హైదరాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, జాతీయ బ్యాడ్మింటన్ మాజీ రిఫరీ ఫణి రావు శుక్రవారం చనిపోయారు.ఆయన మృతిపై తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ సంతాపం తెలిపారు. ఉభయ రాష్ట్రాల్లో బ్యాడ్మింటన్ క్రీడా ప్రాముఖ్యత కోసం విశేష సేవలు అందించారన్నారు. ఆయన మృతి క్రీడా రంగానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు..

# ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదులు చేయడం మానుకోండి

- సొంతపార్టీ నేతలపై బండి విమర్శలు
- రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ప్రమాణం

**హైదరాబాద్ విశాల భారతి:** బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ సొంతపార్టీ నేతలపైనే విమర్శలు గుప్పించారు. పార్టీ నేతలు ఢిల్లీ వెళ్లి ఫిర్యాదులు చేయడం మానుకోవాలంటూ బహిరంగంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ హాజరై ప్రసంగించారు.



**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే**

ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలపై రానున్న 100 రోజుల పాటు ఉద్యమిస్తామన్నారు. ఎన్నికలు సమీపిస్తుండంతో కేసీఆర్ డ్రామాలు, కుట్రలకు తెరతీశారని విమర్శించారు. బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేక దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులతో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్‌ను కలిసిన జాతీయ నేతలంతా.. ప్రస్తుతం కాంగ్రెస్ కూటమిలో ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో అన్ని కులవృత్తులను కేసీఆర్ నాశనం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. బీసీలు బీజేపీ వైపు ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వారిని తమ వైపు తిప్పుకునేందుకు రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటన ఇచ్చారని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కేసీఆర్ కుట్రలు, నాటకాలు మొదలుపెట్టారని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే పీఆర్‌సీ కమిషన్ వేస్తున్నట్లు లీకులు ఇస్తున్నారని నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. ఒకవేళ పీఆర్‌సీ వేసినా ప్రభుత్వం అమలు చేయదని ఉద్యోగులు కేసీఆర్ మాటలు నమ్మొద్దంటూ కోరారు.

**సొంత పార్టీ నేతలకు చురకలు**

ప్రసంగంలో బండి సొంత పార్టీ నేతలకు సైతం చురకలంటించారు. ఢిల్లీ వెళ్లి ఫిర్యాదు చేయడం మానుకోవాలనిమ హితవు పలికారు. కార్యకర్తల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. తన మీద కొంతమంది ఫిర్యాదులు చేశారని ఆవేదన వ్యక్తం చేసిన బండి.. కిషన్ రెడ్డినైనా ప్రశాంతంగా పని చేసుకోనివ్వాలని పార్టీ నేతలకు విజ్ఞప్తి చేశారు. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక రెండుసార్లు జైలుకు వెళ్లినట్లు గుర్తు చేసుకున్నారు. అధ్యక్షుడిగా తన కర్తవ్యం నెరవేర్చానన్న సంతృప్తి తనకు ఉందన్నారు. బండి సంజయ్ ముఖ్యం కాదని.. పార్టీ ముఖ్యమని, పార్టీ సిద్ధాంతం కోసం పని చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు



## ముద్దు పెట్టబోయినందుకు..

# భర్త నాలుక కొరికేసిన భార్య

**విశాలభారతి,** ఏపీ: తనకు ఇష్టం లేకుండా ముద్దు పెట్టబోయినందుకు ఓ మహిళ తన భర్త నాలుక కొరికేసింది. ఈ ఘటన ఏపీలోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో చోటు చేసుకున్నది. గుంటూరు జిల్లా చెందిన తారాచంద్ నాయక్.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలానికి చెందిన పుష్పవతిని 2015లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో దగ్గరకు వెళ్లిన భర్త నాలుకను భార్య కొరికేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన తారాచంద్.. చికిత్స నిమిత్తం గుత్తి ఆస్పత్రికి వచ్చారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి సిఫార్సు చేశారు

# బీజేపీ ఓటమే కూటమి లక్ష్యం

- ప్రజలకు ఇదే మంచి సమయం
- మోడీని సాగనంపాలి
- పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపు

**నేషనల్ బ్యూరో విశాల భారతి:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే విపక్షాల కూటమి 'ఇండియా' లక్ష్యమని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పదవీ కోరుకోవడం లేదని, కూటమి గెలుపుపైనే దృష్టంతా కేంద్రీకృతమైందని అన్నారు. భాజపా చేపట్టిన 'బేటీ బచావో' పథకం ఇప్పుడు 'బేటీ జలావో' (బాలికలు కాలిపోతున్నారు)గా మారిందని విమర్శించారు. మణిపుర్‌లో రెండు జాతుల మధ్య జరుగుతోన్న ఘర్షణల్లో ఇప్పటివరకు 160 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినా కేంద్ర బృందాలను అక్కడికి పంపకపోవడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ పేర్కొన్నారు. '26 రాజకీయ పార్టీలు కలిసి కూటమిగా ఏర్పాటు కావడం సంతోషంగా ఉంది. ఇప్పటి నుంచి 'భారత్ గెలుపు' అనేది మా నినాదం. భవిష్యత్తులో మేం చేపట్టే కార్యక్రమాలన్నీ ఐఎన్‌డీఐఏ పేరు మీదనే నిర్వహిస్తాం. ఎటువంటి పదవులను లెక్కచేయం. భాజపాను ఓడించి దేశంలో శాంతి నెలకొల్పాలన్నదే మా కోరిక. భాజపా ప్రభుత్వం అన్ని అవధులను దాటి ప్రవర్తిస్తోంది. వచ్చేసారి భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. దేశంలో ప్రజాస్వామ్యం ఉండదనే విషయాన్ని గుర్తించాలి. వాళ్లను అధికారం నుంచి సాగనంపేందుకు ప్రజలకు ఇదే సరైన సమయం' అని మమతా బెనర్జీ పిలుపునిచ్చారు.



# జేఎన్టీయూలో నేటి పరీక్షల రీషెడ్యూల్

- ఫార్మ్ డీ థర్డ్ ఇయర్ విద్యార్థులకు ఈనెల 24న
- బి టెక్ , బి ఫార్మసీ విద్యార్థులకు ఆగస్టు ఒకటవ తేదీన ఎగ్జామ్
- వెల్లడించిన రిజిస్ట్రార్





**హైదరాబాద్విషాల భారతి:** జె యెన్ టి యూ పరిధిలోని నిర్వహించే పలు పరీక్షల తేదీలను రీ షెడ్యూల్ చేసిన తేదీల ప్రకారం నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం . మంజూర్ హుస్సేన్ వెల్లడించారు . బి టెక్ . బి ఫార్మసీ ఫోర్త్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ సప్లమెంటరీ , థర్డ్ ఇయర్ సప్లమెంటరీ , సెమిస్టర్ , ఫార్మా డి థర్డ్ ఇయర్ రెగ్యులర్ , సప్లమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు ఉన్నట్టు తెలిపారు . ఫార్మా డి థర్డ్ ఇయర్ యూనివర్సిటీ రెగ్యులర్ / సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 24 వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు . ఇక బి టెక్ ఆర్ 18 , ఆర్ 16 , ఆర్ 15 , ఆర్ 13 ఫోర్త్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలు , సబ్ స్టిట్యూడ్ సబ్జక్ట్స్ అలాగే బి ఫార్మసీ ఆర్ 17 , ఆర్ 16 , ఆర్ 15 , ఆర్ 13 ఫోర్త్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ ,సప్లమెంటరీ పరీక్షలు , బి .టెక్ ఆర్ 18, ఆర్ 16, ఆర్ 15, ఆర్ 13 థర్డ్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ యూనివర్సిటీ సప్లమెంటరీ పరీక్షల తో పాటు . బి . ఫార్మసీ ఆర్ 17, ఆర్ 16, ఆర్ 15, ఆర్ 13 , థర్డ్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ యూనివర్సిటీ సప్లమెంటరీ పరీక్షలను ఆగష్టు ఒకటవ తేదీన నిర్వహిస్తారని పేర్కొన్నారు . విద్యార్థులు రీ షెడ్యూల్ ప్రకారం పరీక్షా తేదీలలో మార్పులను గ్రహించి అందుకు అనుగుణంగా పరీక్షలకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేసారు .

# బీసీలను మోసం చేస్తున్న కేసీఆర్

-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**పెద్దపల్లివిశాల భారతి:** రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలను కేసీఆర్ మోసం చేస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు కేసీఆర్ గొర్లు,బర్లు తప్ప ఏం ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలో బీసీ కులగణన చేపట్టి,బీసీలకు చట్ట సభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు కేవలం 23 మంది ఎమ్మెల్యేలే ఉన్నారన్నారు.ఎంబీసీల కార్పొరేషన్ కు బడ్జెట్ లో రూ.2,433 కోట్లు కేటాయించి కేవలం 7 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు.99 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల చేతుల్లో సంపద లేదన్న ఆయన కేవలం ఒక్క శాతం ఉన్న అగ్రకులాల చేతుల్లో సంపద కేంద్రీకృతమైందన్నారు.వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కుల,చేతి వృత్తులకు,మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తానని విమర్శించారు. గొర్రెల పంపిణీ,గృహలక్ష్మి,కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలు పేదలకు ప్రకటించి లక్షల కోట్ల రూపాయలను కల్లకుంట్ల కుటుంబం దోచుకుంటుందని ఆరోపించారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్లకు కక్కుర్తి పడి బడా కాంట్రాక్టులన్నీ మెగా కంపెనీకి కట్టబెట్టారని అన్నారు. మేఘా కంపెనీకి కాంట్రాక్టులిస్తేనే కేసీఆర్ కు కమిషన్లు వస్తాయని ఆరోపించారు. 8 వేల కోట్ల బడ్జెట్ తో మన ఊరి మన బడి నిధులను మెగా కంపెనీకి కట్టబెట్టి పనులు పూర్తి చేయలేదన్నారు. ఓట్లు వేసేది పేద ప్రజలైతే కాంట్రాక్టులని ఆధిపత్య వర్గాల బడా కాంట్రాక్టర్లకు దక్కుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 80 వేల ఉద్యోగ ప్రకటనలు ఇచ్చినట్టే ఇచ్చి, ప్రశ్నాపత్రాలు లీకేజీ చేసి కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ సూత్రధారులు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ ఇస్తానన్న కేటీఆర్ హామీ నీటిమూటలేనన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించడంలో ప్రభుత్వ ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధిలో రూ.10 వేల కోట్లు ఉన్నాయన్న ఆయన తన ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న రోడ్లను బాగు చేసుకుంటున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి నిధులతో ఎక్కడెక్కడ ఖర్చు చేశారో వాటి వివరాలు బయట పెట్టాలన్నారు. వడ్కాపూర్‌దూళికట్ట మధ్య బ్రిడ్జి నిర్మించడంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందన్నారు.వర్షాకాలంలో ప్రజలకు రాకపోకలకు తీవ్రత అంతరాయం కలుగుతుందన్నారు. ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా చివరి ఆయకట్టుకు నీరందక రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు.



ఎస్ఆర్ఎస్పీ కాల్వలకు మరమ్మతులు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. పెద్దపల్లి మాతా శిశు కేంద్రంలో చిన్నారులు, మహిళలు అనేక మంది చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస సౌకర్యాలు లేవన్నారు. మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వగ్రామం,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దత్తత గ్రామం కుమ్మరి కుంటలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో అవమానానికి గురైన మంత్రి కొప్పుల ఈశ్వర్ తక్షణమే తిరుగుబాటు చేసి బీఎస్పీలో చేరాలని అన్నారు.ఎన్నికల ముందు అనేక హామీలతో కేసీఆర్ ప్రజలను మభ్య పెట్టేందుకే, మైనారిటీలు బీసీ కుల చేతులతో లక్ష రూపాయల రుణ సాయం చేస్తామని దొంగ హామీలు ఇస్తున్నారన్నారు.యాత్రలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్,నియోజకవర్గం అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్, కోశాధికారి ఎండి రియాజ్, మహిళా కన్వీనర్ కుమ్మరి సవితపాల్గొన్నారు..



# ప్రజా ప్రతినిదులు మొద్దు నిద్ర వదలండి

- దారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయబాస్కర్ రెడ్డి

**దారూర్ విశాల భారతి:** బారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపోర్లుతున్నాయి, గడచిన ఐదు సంవత్సరాలనుండి స్టేషన్ దోర్నాల వాగు నిర్మాణం జాప్యం పై ప్రజా ప్రతినిదులు మొద్దు నిద్ర వదిలి కళ్ళు తెర వండని దారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయబాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ....దోర్నాల వాగు 6 నెలలలో పూర్తి చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. BRS నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతూ ప్రజలని మోసం చేశారని ఆయన ఆరోపించారు. స్వంత మండలానికి చెందిన ఎమ్మెల్యే కనీసం ఒక్క బ్రిడ్జి కూడా పూర్తి చేయలపోవడం దురదృష్టకరం అని మండలంలో పెద్ద నాయకులమని చెప్పు కునే వారు గప్పలు మాని వెంటనే ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మా నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరా రెడ్డి గారి అధ్వర్యంలో చెప్పట్టిన దీక్షలో మాజీ మంత్రి వర్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంలో ప్రశ్నించిన అనంతరం మాట్లాడిన BRS నాయకులు 6 నెలలలో పూర్తి చేస్తామని చెప్పి సంవత్సరాలు గడుతున్న పూర్తి చేయపోవడం సిగ్గుచేటు.ఇకనైనా BRS నాయకులు హంగు ఆర్భాటాలను వదిలి మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యలపైన దృష్టి పెట్టాలని విజయ్ భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# విక్రమ్ గౌడ్ తో ఈటెల భేటీ

- తాజా రాజకీయాలపై చర్చ
- మొన్న హరీష్ రావు రాజ సింగ్ తో భేటీ
- గోషామహల్ టికెట్ తనదేనంటున్న విక్రమ్




**హైదరాబాద్ విశాలభారతి:** మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ తనయుడు, బీజేపీ యువ నాయకుడు విక్రమ్ గౌడ్ తో బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా యువ నాయకుడి నివాసంలో ఈటెల భోజనం చేసారు . ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలో తాజా రాజకీయాలపై చర్చించారు . మొన్న రాజసింగ్ ని నిన్న విక్రమ్ గౌడ్ ని కలవడంపై గోషామహల్ లో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ ..రానున్న ఎన్నికల్లో బిజెపి నుండే గోషామహల్ నియోజకవర్గం లో పోటీ చేస్తానని విక్రమ్ గౌడ్ స్పష్టం చేసారు . అధిష్టానం తనకు టికెట్ ఇచ్చిన అనంతరం గెలుపు కోసం రాజాసింగ్ ఇంటికి వెళ్లి ఆయన మద్దతు కోరతానని అన్నారు . తన కుటుంబానికి గోషామహల్ నియోజకవర్గ ప్రజలతో 40 ఏళ్ల అనుబంధం ఉందని చెప్పారు . రాజాసింగ్ పై పెట్టిన సస్పెన్షన్ బిజెపి కేంద్ర అధిష్టానం పరిధిలో ఉందని తెలిపారు . రాజాసింగ్ సేవలు పార్టీకి అవసరం కాబట్టి ఆ దిశగా అధిష్టానం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

# జీమెయిల్ యూజర్లకు అలర్ట్

**. గూగుల్ కీలక నిర్ణయం**

**విశాలభారతి ఇంటర్నెట్‌డెస్క్:** జీమెయిల్ యూజర్లకు అలర్ట్.. వినియోగంలోని ఖాతాలకు సంబంధించి గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. కనీసం రెండేళ్లకు మించి ఉపయోగంలోని జీమెయిల్, యూట్యూబ్ ఖాతాలను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇన్‌యాక్టివ్ అకౌంట్ పాలసీలో మార్పులు చేసింది. ఈ మార్పులకు సంబంధించి యూజర్లకు ఇప్పటికే హెచ్చరిక సందేశాలు కూడా పంపిస్తోంది. వెంటనే ఖాతాను యాక్టివేట్ చేసుకోవాలని, లేదంటే వాటిని తొలగిస్తామని చెబుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో వినియోగదారుల డేటా భద్రతను మరింత మెరుగు పరచుకోవచ్చని గూగుల్ చెబుతోంది.




**థర్డ్ పార్టీ యాప్స్ లింక్ వద్దనుకుంటే?**

సాధారణ ఖాతాల కంటే ఇన్‌యాక్టివ్ అకౌంట్లకు అథెంటికేషన్ ఫ్యాక్టర్ సెటప్ ప్రామాణికత 10 రెట్లు తక్కువగా ఉంటుందని, ఫలితంగా ఆ అకౌంట్‌ను హ్యాకర్లు సులభంగా స్వాధీనం చేసుకునేందుకు వీలుంటుందని పేర్కొంది. ఆ ఖాతా ద్వారా పలువురికి తప్పుడు మెయిల్స్ పంపించి సైబర్ నేరాలకు పాల్పడే అవకాశముందని గూగుల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే నిరుపయోగంగా ఉన్న ఖాతాలను తొలగించాలని నిర్ణయించినట్లు గూగుల్ వెల్లడించింది.

కొత్త విధానం డిసెంబరు 2023 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు గూగుల్ పేర్కొంది. ఈ లోగా యూజర్లు తమ ఖాతాలను పునరుద్ధరించుకోవాలని లేదంటే సంబంధిత ఖాతాతో ముడిపడి ఉన్న డేటా మొత్తం డిలీట్ అవుతుందని పేర్కొంది. అంటే, గూగుల్ డ్రైవ్, యూట్యూబ్, డాక్స్, మీట్, క్యాలెండర్, గూగుల్ ఫొటోలు తదితర డేటాను యూజర్ కోల్పోవాల్సి ఉంటుంది. అయితే, గూగుల్ తీసుకొచ్చిన ఈ కొత్త విధానం కేవలం వ్యక్తిగత ఖాతాలకు మాత్రమే వర్తిస్తుందని, పాఠశాలలు, గేమింగ్ సంస్థలు, వ్యాపార సంస్థలు తదితర ఆర్గనైజేషన్లకు వర్తించదని గూగుల్ స్పష్టం చేసింది.

**అకౌంట్‌ను యాక్టివేట్ చేసుకోవడం ఎలా?**

గూగుల్ అకౌంట్ ఉండి.. కనీసం 2 ఏళ్లుగా దానిని ఉపయోగించకపోతే... కచ్చితంగా ఆ మెయిల్ ఐడీ ఉపయోగించి లాగిన్ అవ్వండి. అప్పటికే ఇన్‌బాక్స్‌లోకి వచ్చిన మెయిల్‌ను చదవండి. లేదంటే వేరే వాళ్లకి కనీసం ఒక మెయిల్ చెయ్యండి. గూగుల్ డ్రైవ్‌ను ఉపయోగించండి,జీమెయిల్ ఖాతాతో అనుసంధానించి, యూట్యూబ్‌లో వీడియో చూడండి, గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి, గూగుల్ సెర్చ్ ఆప్షన్‌ను వినియోగించండి, మీ జీమెయిల్ ఖాతాతో ఏదైనా థర్డ్‌పార్టీ యాప్‌లోకి లాగిన్ అవ్వండి.అయితే, మీ జీమెయిల్ అకౌంట్‌తో ఏదైనా గూగుల్ సర్వీసులను సబ్‌స్క్రైబ్ చేసుకొని ఉంటే.. 2 ఏళ్లకు మించి జీమెయిల్‌ను వాడకపోయినా.. వాటిని తొలగించడం వీలుపడదు.



# పీర్జాదిగూడ నగరంలో పలు కాలనీలు జలమయం

## తుంగతుర్తి రవి

- ఇబ్బందుల్లో కాలనీల వాసులు అధికార పార్టీ నాయకులపై మండి పడ్డ పీఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగుతుర్తి రవి

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ నగరంలోని పలు కాలనీలు వర్షపు నీటిలోనే చిక్కుకున్నాయని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నుండి వర్షం కొద్దిగా తగ్గుముఖం పట్టడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ గురువారం వరకు కురిసిన వర్షంతో ఇంకా పలు కాలనీలు నీటమునిగాయి. పంచవటి కాలనీ, విహారిక కాలనీ, బుద్ధానగర్ నీట మునిగిన పలు కాలనీలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు తుంగుతూర్తి రవి. అధికార పార్టీ నాయకులపై మండిపడ్డారు. పీఎంసీ 1, 2, 5, 15,16,17 వార్డు లలో పర్యటించి కాలని వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగుతుర్తి రవి మాట్లాడుతూ... గతంలో కురిసిన వర్షాలకు ఇక్కడ కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్డారు. నాయకుల అసమర్థత వల్ల ప్రజలు మరొక మారు వర్షం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా వర్షపు నీళ్లు నిలవ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజల కొరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి. శ్రీలత బద్రు నాయక్, ముదిగొండ రమేష్, పవన్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, యాసారం మహేష్, కవిడ కుమార్, ఎండి మజార్. జంగా చారి, బండిరాళ్ల భాస్కర్, రంగన్న గౌడ్, సింగం లక్ష్మణ్, సైదా నాయక్, ఉప్పరి ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్ పటేల్, ఉదయ్ రాజ్ గౌడ్, పంగ రాజు, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.





# వరద ముంపు ప్రాంతాల బాధితులకు అండగా ఉంటాం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**దుమ్ముగూడెం విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు విస్తృతంగా ముంపు ప్రాంతాలలో పర్యటించి గోదావరి నది నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ముంపు బాధితులు పునరవస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాలలో నెలకొంటున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా అధికార యంత్రం అందుబాటులో ఉండాలని చూసించారు. వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలోని వరదల వల్ల కలిగే ప్రమాదాలు ఎప్పటికప్పుడు ఉండే రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇప్పటికి వాగులు వంకులు పొంగుతున్న పరిస్థితులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# మోడీ అసమర్ధత వల్లనే మణిపూర్ సంఘటన

- గుండెబోయిన నాగమణి

**మహబూబాబాద్ విశాలభారతి:** మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలల క్రితం కుకీ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపు జరిగిన సంఘటన నిన్న బాహ్య ప్రపంచానికి తెలియటంతో ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు గుండెబోయిన నాగమణి స్పందిస్తు తీవ్రస్థాయిలో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలం సీతంపేట గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతూ మణిపుర్ రాష్ట్రంలో గత మూడు నెలల నుండి తీవ్రస్థాయిలో అల్లర్లు జరుగుతున్న సమస్యను పరిష్కరించటంలో విఫలం చెందటం మూలంగానే ఈ ఘోర సంఘటన జరగటానికి కారణమని విమర్శించారు. ఈ సంఘటన జరుతుంటే అక్కడి ప్రభుత్వం, పోలీసులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి మణిపూర్ రాష్ట్ర బి జె పి ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళలు రోజ, అబ్బమ్మ, శారద, కళ్యాణి, పద్మ, కమలమ్మ, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ

**మేడిపల్లి, - విశాలభారతి:** అనునిత్యం ప్రజల క్షేమం కోసం పాటుపడుతూ, పురవీధుల్లో తిరుగుతూ రోడ్లను శుభ్రపరుస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పీర్జాదిగూడ నగర 6వ డివిజన్ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తన డివిజన్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్పొరేటర్ కొల్తూరి మహేష్ రెయిన్ కోట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని, వారు ఎండనక వాననక ప్రతినిత్యం వీధుల వెంబడి తిరుగుతూ రోడ్లను శుభ్రపరుస్తూ ప్రజల క్షేమం కోరుకునే వారిని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రెయిన్ కోట్స్ పంపిణీ చేశానని పేర్కొన్నారు.



# ప్రజలందరికీ అండగా ఉంటా

## కార్పొరేటర్ కె. సుభాష్ నాయక్

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నగర పరిధిలోని 2వ డివిజన్ లో గల పలు కాలనీలు జలమయమయ్యాయి. ఈ మేరకు శుక్రవారం పీర్జాదిగూడ కమిషనర్ వంశీకృష్ణతో కలిసి డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ పలు కాలనీలను పరిశీలించారు. రెండో డివిజన్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వార్డులో ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలకు ధైర్యాన్ని చెబుతూ తగు చర్యలు తీసుకోవడం జరిగింది. నీళ్లు ఎక్కడ నిలవకుండా మ్యాన్ హోల్స్ ఓపెన్ చేపించి ఎక్కడ ఎవరికి ఇబ్బంది కాకుండా సిబ్బందితో చర్యలు చేపట్టడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 24/7 అందుబాటులోనే ఉంటానని అన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

**బూర్గంపాడు-విశాలభారతి:** బూర్గంపాడు మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం నాటికి 16 రోజులకు చేరుకుంది. వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు సమ్మె చేస్తుంటే ఓ వైపు సారపాక పంచాయతీ ఈవో మహేష్ పోటీ కార్మికుల్ని తీసుకొచ్చి గ్రామపంచాయతీ ఆఫీసులో కూర్చోబెట్టి వారికి రోజుకి 1000 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ నిధులు వృధాగా చేస్తున్నారు. ఉద్దేశపూర్వంతో సారపాక పంచాయతీ ఈవో

ఈ రకమైన ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అది కార్మికుల సమ్మె ని విచ్ఛిన్నం చేయాలని కుట్రతో అధికారులు కార్మికుల పొట్ట కొట్టొద్దని పేర్కొన్నారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే పెద్దఎత్తున ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాకోబు, సురేష్. రాజు, మంచినీళ్లు యాకోబు, సతీష్, ఏడుకొండలు, ధమంతి. రోశమ్మ, వెంకటమ్మ సువాలీ, పద్మ. రాధా, పుష్ప, నాగమణి, సరూప, తదితరులు పాల్గొన్నారు





# లోతట్టు ప్రాంతాల పర్యవేక్షణ

## కార్పొరేటర్ కొల్తూరి మహేష్

- పర్యవేక్షించిన వారిలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమిషనర్ వంశీకృష్ణ

**మేడిపల్లి, విశాలభారతి:** ఎడతెరిపి లేకుండా వర్షాలు బారీగా కురుస్తున్న నేపథ్యంలో పీర్జాదిగూడ నగర పరిధిలోని 6వ డివిజన్ లోగల డిడిఆర్ కాలనీ లో పెద్ద చెరువు నుండి వస్తున్న వరద నీరు ఎక్కువగా ఉండటంతో వెంటనే డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొల్తూరి మహేష్, కమిషనర్ వంశీ కృష్ణ తో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ప్రజలకు భయాందోళన చెందవద్దు అని ధైర్యం చెప్పారు. విపత్తు సమయలో మేము, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటామని కార్పొరేటర్ కొల్తూరి మహేష్ వారికి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పర్వతాపూర్ చెరువు నుండి 6వ డివిజన్ పరిధిలో ఉన్న బాలాజీ హిల్స్ కాలనీ మీదుగా స్ట్రాం వాటర్ పైప్ లైన్ ను కుడా కార్పొరేటర్ పరిశీలించడం జరిగింది. గౌరవ డిప్యూటీ మేయర్, మున్సిపల్ కమిషనర్, కాలని వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# నూతన సాంకేతికతతో మరిన్ని సవాళ్లు తథ్యం

- **గీతం అధ్యాపకులతో టెలికాం నియంత్రణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పీడీ వాఘేలా**





**పటాన్ చెరువిశాలభారతి:** అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతికత వల్ల మనం మరిన్ని సవాళ్లను ఎదుర్కోక తప్పదని, అది కొత్త ఉత్పత్తులతో రావడమే గాక అప్పటికే ఆ రంగంలో ఉన్నవారిని కలవరపెట్టడం ఖాయమని టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) చైర్మన్ డాక్టర్ పీడీ వాఘేలా అన్నారు. ట్రాయ్ కార్యదర్శి వి.రఘునందన్ తో కలిసి గీతం, హైదరాబాద్ అధ్యాపకులతో శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం పరిశోధనపై దృష్టి పెట్టకపోతే, అంతర్జాతీయ విలువ మార్పు వ్యవస్థలో ఇమడలేమని, ఈ వ్యవస్థలో భారత స్థానం అంత బలంగా లేదన్నారు. కమ్యూనికేషన్, ప్రసారాలలో ప్రాథమిక పరిశోధనలో మనం వెనుకబడ్డా, ఆచరణాత్మక పరిశోధనలో మాత్రం బలంగా ఉన్నట్టు చెప్పారు. ట్రాయ్ ప్రభుత్వం కాదని, కేవలం నియంత్రణ సంస్థ మాత్రమేనని, అయితే టెలికాం టారిఫ్ లను మార్కెట్ లోని సర్వీస్ ప్రొవైడర్లకే వదిలివేశామని, అందువల్లనే ప్రపంచంలోని చాలా దేశాలకన్నా తక్కువ ధరకు 170 కోట్ల మందికి మొబైల్ సేవలను అందించగలుగుతున్నట్టు సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వీలైన కొత్త సేవలు, కొత్త సర్వీస్ ప్రొవైడర్లు వచ్చినప్పుడు, తాము ప్రభుత్వానికి తగు సిఫారసులు చేస్తానున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) గురించి మాట్లాడుతూ, ఏఐలో సమగ్ర పర్యావరణ వ్యవస్థను ప్రతిపాదించిన ప్రపంచంలోని కొన్ని దేశాలలో మనమూ ఒకరమని చెప్పారు. ఇది విద్య, ఆరోగ్య రంగాలలో సహాయపడుతోందని, అపారమైన ప్రయోజనాలను కలిగి ఉందన్నారు. మనదేశం ఏఐ, ఆగ్ మెంట్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్) రోబోటిక్స్, యంత్రం నుంచి యంత్రంలోకి (ఎంఎల్) ప్రవేశించడం వంటి రంగాలన్నింటిలోకి భారత్ ప్రవేశిస్తోందని చెప్పారు. ఈ సాంకేతికల వల్ల కొన్ని ప్రతికూలతలున్నా, వాటిని అధిగమించి సానుకూలతతో సమతుల్యం చేయడానికి యత్నిస్తున్నామన్నారు. భారతదేశం డిజిటిల్ ఆర్థిక వ్యవస్థ మూడేళ్ల క్రితం నిరుత్సాహంగానే ఉన్నా, ప్రస్తుతం మొత్తం ఆర్థిక వ్యవస్థలో 15 శాతానికి చేరినట్టు హర్షధ్వానాల మధ్య డాక్టర్ వాఘేలా వెల్లడించారు. మరో ఐదు, పదేళ్లలో చెప్పుకోదగ్గ మార్పును చూడబోతున్నట్టు ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద టెలికాం రంగం మనదని, తాము డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తొమ్మిది సమాంతర వ్యవస్థలైన కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్టు ప్రకటించారు. అప్లికేషన్ల రూపంలో యూపీఐని ప్రజలకు అందుబాటులోకి తేవడం వల్ల ప్రపంచంలోనే 40 శాతం డిజిటల్ లావాదేవీలు మనదేశంలో జరుగుతున్నట్టు హర్షాతిరేకాల మధ్య వెల్లడించారు. ఈ యూపీఐని మరో ఇరవై దేశాలు అమలు చేస్తున్నాయన్నారు.

మన డిజిటల్ టెక్నాలజీని సార్క్, ఆఫ్రికాతో పాటు ఐరోపా దేశాలకు కూడా అందజేస్తున్నట్టు వాఘేలా చెప్పారు. మనదేశం 4జీ, 5జీ, 6జీ సాంకేతికలను కూడా అభివృద్ధి చేసి ప్రపంచ నాయకత్వ స్థానంలో ఉండి, పలు దేశాల ఆదరాభిమానలను చూరగొంటోందని డాక్టర్ వాఘేలా తెలిపారు. 4జీ సాంకేతిక వల్ల చిన్న విక్రేతలు కూడా స్కాన్ ద్వారా నగదు రహిత లావేదేవీలు చేసే వీలు కల్గిందన్నారు. అయితే ఇందులో కొన్ని లోటుపాట్లు లేకపోలేదని, చిన్న పాటి తప్పిదానికే మన ఖాతాలలోని నగదు కొల్లగొట్టి నిలుందని, దానిని సరిగా అరికట్టపోతే ఈ డిజిటల్ లావాదేవీల వైపు ప్రజలంతా మొగ్గు చూపరని ఆయన హెచ్చరించారు. 5జీ సాంకేతికతను చౌక ధరకు, అందరికీ అందుబాటులోకి వస్తే విద్యార్థులు, రైతులు, మత్స్యకారులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, ఇది ట్రాయ్ కు పెద్ద సవాలే అయినా, దాన్ని తాము పరిశోధిస్తున్నట్టు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో పౌరుల కోసం భారీ సంఖ్యలో సులువుగా వినియోగించుకోగలిగేలా చేయాల్సిన అవసరం ట్రాయ్ ఉందని చెర్మన్ తెలిపారు. తొలుత, ట్రాయ్ అత్యున్నతాధికారులు జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులర్పించి, ఆ తరువాత దక్షిణ కొరియ ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఇండోకొరియన్ ప్రాజెక్టు ఎండ్ టర్బైన్లను వారు సందర్శించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీఆర్ శాస్త్రి, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు ఆతిథులను స్వాగతించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ వీకే శ్రీధర్ విండ్ టర్నెల్ ప్రాజెక్టు పరిశోధన, దాని పురోగతి గురించి వివరించారు. ఆర్కిమెడిస్ గ్రీన్ ఎనర్జీ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సూర్య ప్రకాశ్ గజ్జలు కూడా ట్రాయ్ బృందంతో పాటు వచ్చారు.



# అన్నీ జాగ్రత్తలు తీసుకుంటున్నాం..

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి**

పటాన్ చెరువిశాలభారతి


భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. అమీన్ పూర్ మున్సిపాలిటీలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి చైర్మన్ పాండురంగా రెడ్డి పర్యటించారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాగ్రత్తలు సూచించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా వరద కాలువలు, డ్రైనేజీల సమీపంలో ఉన్న కాలనీలలో ఇళ్లలోకి నీరు చేరకుండా మున్సిపాలిటీ సిబ్బందితో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపార్ట్మెంట్ల సెల్లార్లలో నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే సెలవులు ప్రకటించిందని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు యూనుస్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# 'దామోదర' దంపతుల వివాహ వార్షికోత్సవం

- **శుభాకాంక్షలు తెలిపిన 'కాట' దంపతులు**



**పటాన్ చెరువిశాలభారతి**

మాజీ ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర రాజనర్సింహ, పద్మిని దామోదర రాజనరసింహల పెళ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సంగారెడ్డిలోని దామోదర రాజనర్సింహ నివాసంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధాతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దామోదర రాజనర్సింహ దంపతులకు పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సత్కరించి, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్యేకు వినతి



**మహబూబాబాద్ విశాలభారతి:** గత 20 రోజుల క్రితం కురవి ఖమ్మం రోడ్ లో తిర్లాపురం శివారు 108 సర్వే నెంబర్లు సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెల ను క్రమబద్ధీకరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది గుడిసె వాసులతో కలిసి ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కి వినతిపత్రం సమర్పించారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కర్ణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, తురక రమేష్, బూర్గుల కృష్ణ, దొంతు రామ్మూర్తి, అప్పల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# సేవా కార్యక్రమాలు చేయాలి

- **హైదరాబాద్ టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్..**

**హైదరాబాద్విశాల భారతి:** సమాజంలో సేవా కార్యక్రమాలు చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అన్నారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సేవారత్న డాక్టర్. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో బోయినపల్లి బిఆర్ఎస్ కార్పొరేటర్ ఎం. నరసింహ యాదవ చేతుల మీదుగా శుక్రవారం ఎం.ఎన్.జే.క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 పేద రోగులు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్, డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ యధావిధిగా తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. వరుసగా కుడుస్తున్న వర్షాలతో హైదరాబాద్ ప్రజలు జాగ్రత్త ఉండాలని, అత్యావసర పరిస్థితులు తప్ప బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే. ఆర్.రాజ్ కుమార్, శంకర్,ఆసుపత్రి సభ్యులు శివకుమార్, శేఖర్, నాలుగో తరగతి నాయకులు ఎం.ఏ. ముజీబ్ మరియు జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్ మరియు ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు.



# ఆధునిక పోలీసింగ్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

- **యస్.పి**
- **ఈ అర్ధవార్షిక కాలంలో పోలీసు పని తీరు బేష్**
- **పోలీసు అధికారుల ప్రతిభ, పలు విభాగాల్లో జిల్లా ప్రథమ స్థానం.**
- **ప్రజల సహకారంతో మరింత మెరుగ్గా పోలీసు సేవలను అందిస్తాం**



**సూర్యాపేటవిశాలభారతి:** 2023 సంవత్సరం అర్ధవార్షికానికి సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ పోలీసు అధికారులతో జిల్లా పోలీసు అర్ధవార్షిక సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల నిర్వహణ, కోర్టు విధులు, పని విభాగాల నిర్వహణ, డయల్ 100 కాల్స్, ఫిర్యాదుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ నిర్వహణ, ప్రతిరోజు వాహనాల తనిఖీలు, పోలీసు ప్రణాళిక అమలు, కేసుల దర్యాప్తు, పోలీసు కమ్యూనిటీ కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రత ఇలా పలు అంశాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తున్నామని గడిచిన ఆరు నెలల కాలంలో జిల్లా పోలీస్ సిబ్బంది బాగా పనిచేశారని పలు పోలీసు పని విభాగాల నిర్వహణంలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వస్తుందని అన్నారు. 2021, 2022 సంవత్సరాలలో అర్ధవార్షికంతో ఈ సంవత్సరం అర్ధవార్షికాన్ని పోల్చినట్లయితే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. వ్యవస్థీకృత నేరాలను పూర్తిగా అదుపు చేయగలిగామని తెలిపారు. తీవ్రమైన నేరాలు బాగా తగ్గాయన్నారు. మహిళా సంబంధిత నేరాలు, హత్యలు, చీటింగ్, కుల దూషణ నేరాలు, బాలలకు సంబంధించిన వేధింపులు, రోడ్డు ప్రమాదాలు అక్రమ రవాణా కేసులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు పోలీసు అధికారులు, సిబ్బంది సన్నద్ధం కావాలి కోరారు. ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేయాల్సి ఉంటుందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన వారితో పాటు గతంలో ఎన్నిక సందర్భంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని, డబ్బు, మద్యం, గంజాయి రవాణాతో పాటు అక్రమ మద్యం పై అధికారులు నజర్ పెట్టాలని, స్టేషన్ పరిధిలో గతం నేరాలకు పాల్పడిన లేదా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తుల సమచారం సేకరించాలని, ఆకస్మికంగా వాహన తనీఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అనంతరం బదిలీపై వెళుతున్న కోదాడ డిఎస్పీ వెంకటేశ్వర్ రెడ్డి ని సన్మానించారు. సమన్వయం తో పని చేస్తూ పోలీసు సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నిరంతరం కృషి చేశారని యస్.పి అభినందించారు.

ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, రవి, శ్రీనివాస్, సిఐ లు అశోక్, రాజశేఖర్, శివ శంకర్, రామలింగ రెడ్డి, మురారి, రాము, రామకృష్ణా రెడ్డి, రాఘవులు, రాజేష్, నాగార్జున, ఆర్ ఐ లు శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# అవసరం అయితేనే బయటకు రావాలి

**-కమీషనర్ డి ఎస్ చౌహాన్..**



**హైదరాబాద్విశాల భారతి:** వర్షాలు కురుస్తున్నాయి అవసరమైతేనే బయటకు రావాలని రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు, వాహన దారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తీసుకోవలసిన నష్టనివారణ చర్యలు మీద, మొహర్రం పండుగ సందర్భంగా చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్ల పై కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఐపిఎస్ రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసిపిలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రాచకొండ పరిదిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సామాన్య ప్రజలు, వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం అవసరమైన సంరక్షణా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట్ల ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్ల మీద తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ పక్కన సూచిక బోర్డులు పెట్టాలన్నారు. వర్షం పడే సమయంలో, అవసరం అయితేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని, వీలైనంత వరకు, కార్ల వంటి వాహనాల ఉపయోగానికి దూరంగా ఉండాలని కోరారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొహర్రం వేడుకల సమయంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా మొహర్రం పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని కోరారు.

బందోబస్తు ఏర్పాట్లు చేసే సందర్భంలో తగిన సమర్థవంతమైన అధికారులకు విధులు అప్పగించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ,ఎస్.బి డిసిపి బాలస్వామి, డీసీపీ జానకి,ఎస్.బి ఒ.ఎస్.డి. మహేష్,ఏసిపి జావేద్, జగదీష్ చందర్, ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ, జ్యోతిరావు పూలే గురుకులాలను సందర్శించిన ఎమ్మెల్యే





**బానోత్ శంకర్ నాయక్**

**మహబూబాబాద్విశాలభారతి:** కేసముద్రం మండలం మహబూబాబాద్ పట్నం లోని కస్తూర్బా గాంధీ, అమీనపురం గ్రామంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలను ఎమ్మెల్యే శంకర్ నాయక్ శుక్రవారం సందర్శించారు. భోజన, కూరల నాణ్యతను పరిశీలించారు. అనంతరం కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించి,విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చే విధంగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కమటం శ్రీనివాస్, మంకల కట్టమలు, గుగులోతు వీరు నాయక్, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గోదావరి వరదలను సమర్ధంగా ఎదుర్కోవాలి

- పునరావాస కేంద్రాల్లో భోజనం, వైద్యం, త్రాగునీరు, వసతి ఏర్పాటు చేయాలి
- అధికారులు, సిబ్బంది గతం కంటే ఇంకా అప్రమత్తంగా ఉండాలి
- ప్రాణ నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలి
- జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**భద్రాచలం-విశాలభారతి:**

గోదావరి వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కునేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు.గోదావరి వరదల నేపథ్యంలో మంత్రి శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి వద్ద వరద ఉదృతి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. వరద ఉదృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురికాకుండా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు వల్ల గోదావరి ఉదృతితో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని ప్రజలు రాకపోకలు చేయకుండా నియంత్రణ చేయాలని చెప్పారు. లోతట్టు రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరికలు బోర్డ్స్ చేయాలని చెప్పారు. రానున్న రెండు నెలలు ఇదే పరిస్థితిని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

గోదావరి ప్రవాహక ప్రాంతాల్లో ప్రజలు ఎవరు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ప్రజలకు తెలపాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు రావడం ప్రమాదకరమని, ప్రజలు రాత్రి వేళల్లో బయటి రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

అత్యవసర సేవలకు తప్పనిసరిగా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రస్తుతానికి ఉదృతి తగ్గుముఖం పడుతున్నప్పటికి విశ్రాంతి తీసుకోవద్దని అధికారులు అన్ని సందర్భాల్లో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం అన్ని ప్రాజెక్ట్స్ నిండు కుండలా మారాయని, ఎక్కడ ఏ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేసిన అవి గోదావరిలోకే వచ్చి చేరుతాయి కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం, అస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రత్యేక అధికారులు కృష్ణఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్ లకు మంత్రి పువ్వాడ సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో గత సంవత్సరం చేసిన విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి హెలికాప్టర్ ద్వారా తరలించేందుకు మొత్తం మూడు హెలిప్యాడ్ లు సిద్ధం చేయాలని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ముంపు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇక్కడే బసచేస్తానని, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తానని, అధికారులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు నిమగ్నమై ఉండాలని చెప్పారు.అనంతరం కరకట్ట వద్ద నీటి ఉదృతిని పరిశీలించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు,వరదల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు కృష్ణ ఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్పి వినీత్, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఏఎస్పి పరితోష్ పంకజ్ అన్ని జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 'ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు'

**తుర్కయంజాల్ విశాలభారతి:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు టి.పీసీసీ కార్యదర్శి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ శివకుమార్, మంగమ్మ దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శివకుమార్ దంపతులు బెంగళూరులోని మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఖర్గే ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మంగమ్మశివకుమార్ ఆకాంక్షించారు.



# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి మేడి ప్రియదర్శిని

**నార్కట్ పల్లివిశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని బిఎస్పీ జిల్లా ఇంఛార్జి ఆదిమళ్ళ గోవర్ధన్ బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గత 15 రోజుల నుండి నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులకు శుక్రవారం వారు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని పంచాయతీ కార్మికులు వివిధ కేటగిరిలో పనిచేస్తూన్నా పనికి తగ్గ వేతనాలు రావడం లేదన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని,కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం.51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ విధానాన్ని అమలుచేస్తుంది.గ్రామంలో చెత్త చెదారం,జంతు కలేభరాలు,కుళ్ళిపోయిన శవాలను తొలగిస్తూ మురికికాల్వలను శుభ్రం చేస్తూ జీవితాంతం వెట్టి చాకిరి చేయాల్సివస్తుంది. ఆకస్మికంగా కార్మికులు చనిపోతే 30లక్షలు రూపాయిలను ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులందరికీ కనీస వేతనం 19500/ రూపాయలను ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, ఆరోగ్యభద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే కాంట్రాక్టు కార్మిక ఉద్యోగస్తులందరిని పర్మినెంట్ చేస్తమని వచ్చే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెర్కుపల్లి శాంతి కుమార్, మండల కోశాధికారి పాలె మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు మునుగొటి సత్తయ్య జోగు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.




# మావోయిస్టు అగ్రనేత ఆర్కే సతీమణి శిరీష ను అదుపులోకి తీసుకున్న NIA

**ప్రకాశం విశాలభారతి :** మావోయిస్టు అగ్రనేత, దివంగత ఆర్కే సతీమణి శిరీషను ఎన్ఐఏ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడులో శిరీష తన నివాసంలో ఉండగా ఎన్ఐఏ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి ఆమెను అరెస్ట్ చేసి తరలించారు.ఇటీవలే శిరీష ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.అయితే సోదాలు జరిగే సమయంలో శిరీష ఇంట్లో లేరు.అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స నిమిత్తం విజయవాడకు వెళ్లి వచ్చే లోపు ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారని శిరీష అప్పట్లో మీడియాకు తెలియజేశారు. భర్త,కుమారుడిని కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉండగా విచారణ సోదాలు అంటూ తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శిరీషతో పాటు దుడ్డు ప్రభాకర్ కూడా అదుపులో తీసుకున్నారు. మావోయిస్టులకు నగదు పంపించినట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని శిరీష అప్పట్లో తెలిపారు.



# 'నూతన కమిషనర్‌కు అభినందనలు'


**తుర్కయంజాల్ విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను టీఆర్ఎస్ కౌన్సిలర్లు కలిసి అభినందనలు తెలిపారు. తుర్కయంజాల్ అభివృద్ధి కోసం నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రొక్కం అనితాచంద్రశేఖర్‌రెడ్డి, బొక్క రవీందర్‌రెడ్డి, శ్రీలత గౌతమ్‌రెడ్డి, కొంద్రు మల్లేశ్, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, నారని కవితాశేఖర్‌గౌడ్, సంగీత మోహన్‌గుప్తా, కీర్తనా విజయానంద్‌రెడ్డి, భాగ్యమ్మధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికునికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

**రామన్నపేటవిశాలభారతి:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి లింగస్వామి ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై కింద పడి మరణించారు. విషయం తెలుసుకున్న ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం గీత కార్మికుడు లింగస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. వీరేశం తో నాయకులు బత్తుల కృష్ణ గౌడ్,గోదాసు పృద్విరాజ్, జేల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహన్,అక్రమ్,పెద్దబోయిన వెంకటేష్,గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, రాజు,కోట సుధాకర్, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో మేకలు మృతి



**జఫర్ గడ్ విశాలభారతి:** విద్యుత్ షాక్ తో రెండు మేకలు, ఒక గొర్రె మృతి చెందిన సంఘటన శుక్రవారం జనగామ జిల్లా జఫర్ గడ్ మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జఫర్ గడ్ మండలంలోని వడ్డే గూడెం గ్రామానికి చెందిన రైతు ముడికే కొమురయ్య ప్రతి రోజు లాగానే మేకలను మేతకు తీసుకు వచ్చాడు. మేత మెస్తుండగా సమీపంలోని మామిడితోట దగ్గర విద్యుత్ తీగ వైరుతగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రతి రోజులాగా మేతకు తీసుకువచ్చిన మేకలు ఒక్కసారిగా మృతి చెందటంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు.సుమారు వాటి విలువ రూ.40వేలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

- చైర్మన్ వెంకట్ రెడ్డి

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ లోని 8 వార్డు చంద్రపురి కాలనీలో జరగబోయే ఓపెన్ డ్రైనేజీ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుని అభివృద్ధి చేస్తానని త్వరలో జరగబోయే పలు అభివృద్ధి పనులను సదరు కాంట్రాక్టర్లు వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి



**నూతనకల్ విశాలభారతి:** రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులు 16 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ఆరోపించారు .వానకాలం సీజన్ ప్రారంభమై గ్రామాలు అపరిశుభ్రంగా ఉండడం మూలంగా సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ సిబ్బంది తో మాట్లాడి సమ్మెను విరమింపజేయాలని అన్నారు .కార్మికులకు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని కార్మికులు అనారోగ్యంతో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేస్ ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ కి తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ,హరీష్ ,ఆనంద్. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరంపారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు.

# ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం



**పాలకుర్తివిశాలభారతి:** పాలకుర్తి స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయములో శుక్రవారం పురస్కరించుకుని శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతా అభిషేకం, పట్టువస్త్రలతో సుగంధద్రవ్యలతో విశేష అలంకరణ,శ్రీ లలితా సహస్రనామ పారాయణం నీరాజన మంత్ర పుష్పములు తీర్ధ ప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మి ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




# వరదల కారణంగా ముందస్తు చర్యలు చేపట్టాలి


- గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి

**భద్రాచలంవిశాలభారతి:** ఎటపాక మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎటపాక మండల స్థాయి విపత్తు నిర్వహణ సమావేశంలో వరద సమీక్షలపై ఎమ్మార్వో వేణుగోపాల్ ఫ్లడ్ స్పెషల్ ఆఫీసర్ బాపన దొర. ప్రజా ప్రతినిధుల యొక్క సలహాలు సూచనలు తెలపాలని కోరిన క్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గోదావరి వరదలు ప్రతి సంవత్సరం జులై ఆగస్టు నెలలో వస్తూ ఉంటాయి కావున అధికారులు,ప్రజా ప్రతినిధులను కలుపుకొని పోవాలని మరియు, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక బోటును వరదలు పోయేవరకు ఆ గ్రామపంచాయతీలోనే ఉంచాలని,వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి, ట్రాక్టర్లకు అవసరమయ్యే డీజిల్ను సమకూర్చాలని, టార్ ఫాల్స్ ను క్యాండిల్స్ ను, నిత్యవసర వస్తువులను, మరియు మెడికల్ సిబ్బందిని ఫ్లడ్ రిలీఫ్ కేంద్రాల దగ్గర నిత్యం ఉంచాలని, సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ వ్యవస్థను, వరదలు తగ్గేవరకు నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎటపాక తాసిల్దార్ వేణుగోపాల్ ఫ్లడ్ స్పెషల్ ఆఫీసర్ బాపన దొర , ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల మండల అధికారులుపాల్గొనడం జరిగింది.

# విద్యుదాఘాతంతో ఆవు మృతి



**మహబూబాబాద్ విశాలభారతి:** మరిపెడ మండలం బీచైరాజ్పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాకు చెందిన రైతు జర్పుల భీముని ఆవు విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జర్పులతండాకు చెందిన రైతు భీము తన పశువులను మేత నిమిత్తం తండ శివారులోకి తోలుకెళ్లాడు. ఈ క్రమంలో నాలుగు రోజులుగా కురుస్తున్న ఈదురుగాలుల వర్షానికి స్తంబాల మధ్య లెవన్ కేవీ విద్యుత్ తీగ తెగి కిందపడ్డది. గడ్డి మేస్తున్న ఆవు తెగిపడిన విద్యుత్ తీగకు తగిలి అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ. 40 వేలు ఉంటుందని రైతు భీము బోరున విలపించాడు. వ్యవసాయ అదును సమయంలో ఆవు మృతి చెందిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వేదుకుంటున్నాడు.



# వర్షా ల జోరు... వరదల హోరు..

- పొంగిపొర్లుతున్న బయ్యారం పెద్ద చెరువు.

**మహబూబాబాద్ విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని కాకతీయుల నాటి తొవ్వించిన పెద్ద చెరువు శుక్రవారం మత్తడి పోసింది. గత మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షా లకు వరద నీరు పందిపంపులవాగు, మసివాగు, ఇతర వాగులు ద్వారా చెరువు లో పూర్తి నీటి సామర్థ్యం 16.5 ఫీట్లు చేరుకొని శుక్రవారం మత్తడి పోసింది. మత్తడి దృశ్యాలు చూసేందుకు పర్యాటకులు సందడి నెలకొంది. మరికొంత మంది చెరువులో కొత్తనీరు చేయడంతో చేపల పట్టేందుకు చుట్టుపక్కల స్థానికులు వలలతో సందడి చేస్తున్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవరుప్పులవిశాలభారతి:** మండలం,గొల్లపల్లి గ్రామానికి చెందిన బొండ్ల ముత్తయ్య నిన్న మరణించగా శుక్రవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకుడు ఏల సోమసుందర్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి సుభాషిణి నర్సయ్య,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ఆకవరం నర్సింహారెడ్డి,ఆంకాల సోమనారాయణ,బిట్ల వేణు,తదితరులు పాల్గొన్నారు.

# అరవిందుకు ఎమ్మెల్సీ కవిత అల్టిమేటం

- తప్పుడు ఆరోపణలతో తమాషాలు మానుకో
- 24 గంటల్లో రుజువు చెయ్ లేదంటే ముక్కు నేలకు రాయ్



**నిజామాబాద్ బ్యూరోవిశాల భారతి**:తన పై ఆరోపణలు చేస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్ పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. అరవింద్ ఆరోపణలపై ఆమె సూటిగా, ఘాటుగా ప్రశ్నలు కురిపించారు. ఆరోపణలు నిరూపించుకుంటావా ? లేక ముక్కు నేలకు రాస్తావా ? తేల్చుకో అంటూ అర్వింద్ కు విస్పష్టంగా డెడ్ లైన్ సంధించారు. రాజకీయాల్లో లేని తన భర్త పై విమర్శలు చేయడమేమిటని మండిపడ్డారు. చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఊరికే తమాషాలు, మజాకులు చేస్తే సహించే ప్రసక్తే లేదని అరవింద్ పై నిప్పులు చెరిగారు. తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని.. లేదంటే ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే బాగుండదని హెచ్చరించారు. '24 గంటల టైం ఇస్తున్నా.. ఈ లోగా ఆరోపణలను రుజువు చెయ్.. లేదంటే పులాంగ్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పు' అని అల్టిమేటం ఇచ్చారు. రాజకీయాల్లో లేని తన భర్త పేరు ఎందుకు తీస్తున్నావని నిలదీశారు. అరవింద్ ఎక్కడి నుంచి పోటీ చేసిన ఆయన పై తమ పార్టీ అభ్యర్థిని గెలిపించి తీరుతానని మరో సారి తేల్చి చెప్పారు.
తన తండ్రి కేసీఆర్‌ని అన్నారని.. ఇప్పుడు తన భర్తను కూడా విమర్శిస్తుంటే ఊరుకునేదే లేదన్నారు. మజాక్ చేస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. జాతీయ రహదారిపై గుంతలు ఉంటే గడ్డి పీకుతున్నాడా అని ఘాటుగా విమర్శించారు. అరవింద్ కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చాడని నిలదీశారు.



## దేశంలోనే అభివృద్ధిలో ముందంజ ఉన్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మోతెవిశాలభారతి:** దేశంలో అభివృద్ధిగా ముందంజలో ఉన్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మోతె మండల పరిధిలోని మామిళ్ళగూడెం రైతువేదికలో జరిగిన రైతుల సమావేశానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వడం, వ్యవసాయనికి పెట్టుబడి సాయంగా రైతు బంధు అందించడం ,కృష్ణా, గోదావరి బేసిన్ నుండి సాగునీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు. మూడు పంటలకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ యస్ పార్టీ కావాలనో కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలనో ఆలోచన చెయ్యాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే మళ్ళీ రాష్ట్రం అందకరంలోకి వెళుతుందన్నారు. కరెంట్ కోసం బావుల దగ్గర రైతులు పడికాపులు కాసే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి ఆ పార్టీ నేతలకు వ్యవసాయం రంగంపైన అవగాహన లేదని, వాళ్ళు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందని తెలిపారు. అన్ని రంగాలపైన , తెలంగాణ రాష్ట్రంపైన సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమేనని ఆయన అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవలన్నారు. ప్రజా ఆమోదయోగ్యమైన పాలననే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పానుగోటి నరసింహారావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీలే పుష్ప రామకోటయ్య, యూత్ మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, మండల ప్రధానకార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వాసంశెట్టి రమేష్, గుండాల గంగులు యాదవ్, కోటేష్,ఎంపీటీసీలు సంద్ర పద్మ మధుసూదన్,కవిత మహేందర్, మండల నాయకులు కండక్టర్ వెంకన్న, నూకల శ్రీనివాస్ రెడ్డి,దోసపాటి నరేష్, దేవయ్య,నవీన్ ,నాగర్జున, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకుల పాల్గొన్నారు.



## భారీ వర్షానికి కూలిన ఇల్లు

**జఫర్ గడ్ విశాలభారతి:**గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జఫర్ గడ్ మండల కేంద్రంలోని వడ్డే గూడెం గ్రామానికి చెందిన బల్లెపు రమక్క పెద్ద పిచ్చయ్య దంపతుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. భారీ వర్షం మూడు రోజుల నుండి కురుస్తున్న నేపథ్యంలో ఇల్లు మొత్తం నానిపోయి ఒక్కసారిగా కూలీపోయింది. ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో వెంటనే స్పందించిన మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకట నార్సింగా రావు వారికి ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేపిస్తానని అన్నారు. అదేవిధంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ మీటింగ్

**గరిడేపల్లివిశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ మీటింగ్ ఎమ్మెస్ భవనంలో ఏర్పాటు చేయటం జరిగింది. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 51నీ రద్దు చేసి మల్టీ పర్పస్ విధానాన్ని తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏదైనా ప్రమాదంలో కార్మికుడు చనిపోతే ఎక్స్ క్రేషియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి బిల్ కలెక్టర్లు లేదా సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో ఉద్యమాల్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్, సిపిఐ మండల కార్యదర్శి, పోకల వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు జనిగల శ్రీనివాస్, కీసరి నాగయ్య,బీఎస్పీ నాయకులు ఆర్ వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్,రామస్వామి, ఎంపీటీసీ సందీప్,ఎంపీటీసీ పరమేశం,చాంద్ మియా దోసపాటి భిక్షం,సిఐటి నాయకులు యాకూబ్, కార్యదర్శి రమేష్, కొండ సైదులు,జి సత్యం,ఎస్ నర్సిరెడ్డి,ఆర్ వెంకన్న, జానయ్య, డి అంజన్న, ముత్తయ్య,ములకలపల్లి వెంకటేశ్వర్లు,నాగమణి, దాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## యువతులకు చిరుధాన్యాలు వాటి విలువాధరిత

- ఉత్పతుల పై అవగాహన
- కెవికె ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవ కుమార్

**గరిడేపల్లి విశాలభారతి:** యువతులకు చిరుధాన్యాలు వాటి విలువాధరిత ఉత్పతుల పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కేవికే ఇంచార్జీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవ కుమార్ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కే వీ కే లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చిరుధాన్యాలు,వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి తెలియజేశారు.అనంతరం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందని,దీని పై గ్రామాలలోని మహిళలకు ఎక్కువగా అవగాహన కల్పిస్తు చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువతులు స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో బిస్కెట్స్, కేక్,దిల్ పసందు,రాగి లడ్డు,మురుకులు మొదలైన వాటి తయారీ విధానాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సి.హెచ్.నరేష్,ఎ.కిరణ్,డా.టి మాధురి,డి.ఆదర్శ్,ఎ.నరేష్ మరియు 28 మంది యువతులు పాల్గొన్నారు.




## ప్రశ్నించే గొంతుకలకు స్వేచ్ఛనివ్వండి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయ మాధవి రెడ్డి

**పాలేరువిశాలభారతి:**ఆస్తి నష్టం చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కి పట్టడం పిరికిపంద చర్య అని రామ సహాయం మాధవి రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం పత్రిక రంగంలో,సిపిఎం పార్టీ కార్యకర్తగా రాణిస్తున్న తరుణంలో బోడపట్ల సతీష్ గౌడ్ ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం పాఠకులకు విధితమే. కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి శుక్రవారం దమ్మాయిగూడెం గ్రామం తన ఇంటి వద్ద జరిగిన సంఘటనను పరిశీలించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, కూసుమంచి మండల ఎస్సీ సెల్ ఉల్లోజ్ తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎల్లారావు, రవి తదితరులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కొత్త రవి గౌడ్

**బోడుప్పల్ విశాలభారతి:** బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండో డివిజన్లో గల జలమయమైన రోడ్లను, చింతల చెరువును పలు కాలనీ ల లో చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ విస్తృతంగా పర్యటించారు. ప్రవాహా ఉధృతిని, ముంపు సంభవించే ప్రాంతాల వివరాలు కాలనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ముంపు జరిగే ప్రదేశాలను గుర్తించి అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని సిబ్బందికి ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షణ చేస్తాం అని అన్నారు.. వర్షాల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారుల కుసూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి

**మేడిపల్లివిశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బుద్ధానగర్ పరిధిలో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా ,విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి గురువారం కాలనీ వాసులతో కలిసి 11వ డివిజన్ లో పర్యటించారు. డివిజన్ లోని పలు లోతట్టు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేశారు. డివిజన్ లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ ఎలాంటి విపత్తు జరగకుండా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డివిజన్ లోని పలుకాలనీలలో వరద నీరు ప్రవహిస్తుండడంతో వరద ప్రాంతాలను సందర్శించి పొంగుతున్న డ్రైనేజీ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు ట్రాన్స్ఫార్మర్ల లను ప్రజలు ముట్టుకోకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం డివిజన్ ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలను అందజేస్తానని తెలిపారు. నిత్యం ప్రజల బాగోగులు చూస్తూ,భారీ వర్షాన్ని సైతం లెక్కచెయ్యకుండా వారు చేస్తున్నా కృషికి కార్పొరేటర్ కు డివిజన్ ప్రజలు, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పాండు గుప్తా,శ్యామ్ గుప్తా,అనిత చౌదరి ( జిల్లా జాగృతి కో కన్వీనర్) జగన్నాధం, శివ శంకర్ నరసింహ రెడ్డి,మోహన్ రెడ్డి, హనుమంత రెడ్డి , ప్రమోద్ రెడ్డి ,ఆదిత్య మోహన్,మహేష్ సంతోష్ రెడ్డి,మల్లారెడ్డి,వెంకట రామ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శశిధర్, ప్రవీణ్ ,శంకరాచారి, వెంకటేశ్ విజయ భాస్కర్ రెడ్డి, రవి, స్వామి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం చేతకాని తనం వల్లే నీట మునిగిన కాలనీలు

తుంగతుర్తి రవి

**మేడిపల్లివిశాలభారతి:**పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వర్షం కారణంగా నీట మునిగిన కాలనీల్లో పర్యటించి భారీ వర్షాల కారణంగా స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాలకవర్గం చేతగానితనం వలన పీర్జాదిగూడ నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం నాడు విద్యార్థుల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వర్షం కారణంగా నీట మునిగిన కాలనీలో పర్యటించి భారీ వర్షాల కారణంగా స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం వచ్చిన వరదల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి గాను రాష్ట్ర మంత్రులు కేటీఅర్, మల్లారెడ్డి లు వచ్చి హడావుడిగా ప్రారంభోత్సవాలు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని అన్నారు.దీనంతటికి నైతిక బాధ్యత వహించాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని డిమాండ్ చేశారు. రూ.110 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వలన నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఏటా వర్షాలు వస్తాయని తెలిసిన పాలక వర్గం ఎందుకు ముందస్తు చర్యలు చేపట్టలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు పనులు కాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.కేవలం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి లక్షలాది రూపాయల ప్రజా ధనం వృథా చేశారని మండిపడ్డారు.ఇప్పటికైన అధికారులతో మాట్లాడి ఎస్ఎన్డీపీ పనుల ను త్వరితగతిన పూర్తి చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పెద్ద యెత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదయ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,అధికార ప్రతినిధి కొడే కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, పంగరాజు . బొడిగె ఉదయ్ కుమార్. ఐలేష్. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.



# గత పాలకులు చేయలేని అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడవిశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉంది అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల బేతవోలు గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన రైతుల సమావేశానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వడం, వ్యవసాయనికి పెట్టుబడి సాయంగా రైతు బంధు, సాగునీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు. మూడు పంటలకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చే బి ఆర్ యస్ పార్టీ కావాలనో కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలనో ఆలోచన చెయ్యాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే మళ్ళీ రాష్ట్రం అందకరంలోకి వెళుతుందన్నారు. కరెంట్ కోసం బావుల దగ్గర రైతులు పడికాపులు కాసే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి ఆ పార్టీ నేతలకు వ్యవసాయం రంగంపైన అవగాహన లేదని, వాళ్ళు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందని తెలిపారు. అన్ని రంగాలపైన, తెలంగాణ రాష్ట్రంపైన సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క కేసీఆర్ గారు మాత్రమేనని ఆయన నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీ రామరక్ష అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవలన్నారు. ప్రజా ఆమోదయోగ్యమైన పాలననే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోందని వారు తెలిపారు. కోదాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండా సైదయ్య, జెడ్పి ఆప్షన్ సభ్యులు జానీమీయా, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ సురేష్ బాబు, జిల్లా నాయకులు బజ్జురు వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు భాష్యం సైదులు, జనార్ధన్, స్థానిక సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ జానకి రామాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నంద్యాల రామ్ రెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వర్లు, ములుగురి నాగరాజు, వాస్తు నాగేశ్వరావు, పంతులు, లింగయ్య, నాగేంద్రబాబు, నరేష్, గన్న అశోక్, చిట్టెటి వెంకటేశ్వర్లు, గంట శ్రీనివాస్, దొంగరి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# రైతుల కరెంటు కష్టాలు తీర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

- రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం.
- రైతు బంధు ,రైతు భీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..



**నడిగూడెంవిశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రైతుల కరెంటు కష్టాలను తీర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన రైతుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వడంతో పాటు వ్యవసాయనికి పెట్టుబడి సాయంగా రైతు బంధు,సాగునీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారని తెలిపారు. రైతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.మూడు పంటలకు ఉచితంగా 24గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ యస్ పార్టీ కావాలో కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో ఆలోచన చెయ్యాలన్నారు.
కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే మళ్ళీ రాష్ట్రం అందకరంలోకి వెళుతుందన్నారు. కరెంట్ కోసం బావుల దగ్గర రైతులు పడికాపులు కాసే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి ఆ పార్టీ నేతలకు వ్యవసాయం రంగంపైన అవగాహన లేదని, వాళ్ళు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందని తెలిపారు. అన్ని రంగాలపైన , తెలంగాణ రాష్ట్రంపైన సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమేనని ఆయన నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీ రామరక్ష అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవలన్నారు. ప్రజా ఆమోదయోగ్యమైన పాలననే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు కోదాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు,మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ లు పుట్ట రమేష్, గోసుల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య బిఆర్ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి అనంతుల ఆంజనేయులు, మారుతి ఉపేందర్ గడ్డం మల్లేష్ యాదవ్ గుజ్జా ఆంజనేయులు, దున్న వెంకటేశ్వర్లు కోటిరెడ్డి చాకిరాల సర్పంచ్ యాతాకుల వీరస్వామి, ఖలీల్ అహ్మద్ దాసరి శ్రీను బొల్లం శ్రీనివాస్, కాసాని వెంకన్న, జలీల్ అహ్మద్ కాసాని పుల్లయ్య, బోనగిరి ఉపేందర్, దున్న సుధాకర్, మేర ధనయ్య, ఆయా గ్రామాల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుపాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికునికి అండగా ఉంటాం

- గీత కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్యే
- కల్లుగీతకు చేయూతనిస్తాం
- గీత కార్మికుడి కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయం
- లింగస్వామికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్

**రామన్నపేటవిశాలభారతి:** రామన్నపేట మండలం నిర్నేముల గ్రామంలో కల్లు గీత కార్మికుడు సుర్వి లింగస్వామి గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి మరణించడం జరిగింది. గీత కార్మికుడి పార్థివ దేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులని పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొని కల్లు గీత కార్పొరేషన్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రు25వేల నగదు అందజేశారు. ప్రభుత్వం తరపున చనిపోయిన గీత కార్మికుడి కుటుంబానికి ఇచ్చే 5లక్షల ఎక్స్గ్రేషియా ను వీలైనంత త్వరలో అందజేస్తామని పల్లె రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ లక్షలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధినిస్తున్న కల్లుగీత వృత్తి ఆధునీకరణకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కల్లుగీత వృత్తికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం జోడించకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆవేధన వ్యక్తం చేశారు. కల్లుగీత వృతిలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అధునాతన మోకులు గీత కార్మికులకు అందజేసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోకి ప్రభుత్వం యోచిస్తున్నదని చెప్పారు. గీత కార్మికులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 12కోట్లతో నీరా కేఫ్ నెలకొల్పారని, మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. కులవృత్తులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికులను ఆదుకునేందుకు గీతన్న భీమా ద్వారా ప్రభుత్వం 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నదని రవికుమార్ వివరించారు. కల్లు గీత కార్మికులుగా అర్హులైన వారు కొత్తగా లైసెన్సులు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీపీ జ్యోతి బలరాం యాదవ్, నిర్నేముల గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి,వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంభంపాటి శ్రీనివాస్, గౌడ సొసైటీ అధ్యక్షులు సూర్వి మురళి గౌడ్, బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్, అఖిల భారత గౌడ సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి ప్రవీణ్ కుమార్ గౌడ్, బిఆర్ ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం నాయకులు ఆవుల నరేందర్, చిపల్లపల్లి రవీందర్, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలి

- సీఐ మహేష్
- రౌడీ షీటర్ లకి కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ

**చిట్యాలవిశాలభారతి:** రౌడీ షీటర్ లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ టి.మహేష్ తెలిపారు. నార్కట్పల్లి మండలానికి చెందిన 15 మంది రౌడీ షీటర్ లకి చిట్యాల సర్కిల్ కార్యాలయంలో సిఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్నా, ఎక్కడైన జరిగిన నేరాలలో సంబంధాలు వున్నా, పైరవీలు చేస్తున్నా, పంచాయితీలు చేసినా, ప్రజలనీ భయభ్రాంతులకి గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో సత్ప్రవర్తనతో బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు.



# అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షా లకు పొంగిపొర్లుతున్న వాగులు
- అధికారులు,ప్రజాప్రతినిధులు ముందు చర్యలు తీసుకోవాలి
- భారీ వర్షా లకు కోతకు గురైన రోడ్డును సందర్శించిన స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య

**జఫర్‌గఢ్ విశాలభారతి:** భారీ వర్షాల నేపథ్యంలో వాగులు కుంటలు ఉదృతంగా పొంగి పొర్లుతున్నాయని అధికారులు ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు .ఈ సందర్భంగా శుక్రవారం జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలోని వడ్డేగూడెం,సూరారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోతకు గురై గండి పడి వాహన దారులు ఇబ్బందులు పడుతున్న రోడ్లను క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రం అంతటా కూడా గత మూడు నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుండి అతి భారీ వర్షాల కారణంగా వడ్డేగూడెం నుండి శంకర్ తండాకు వెళ్లే రోడ్డు కోతకు గురై గండిపడి డ్యామేజ్ అయింది.అయితే వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులచే సమాచారం అందుకున్న నేను వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేసి యుద్ధ ప్రాతిపదికన డ్యామేజ్ అయిన రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం వలన గురువారం తాత్కాలిక మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. శాశ్వత మరమ్మత్తులు చేయుటకు ప్రతిపాదనలు ,ఎస్టిమేషన్స్ తయారు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఫ్లడ్స్ డ్యామేజీ రికవరీలో భాగంగా మొదటి ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపడతామని తెలిపారు.జఫర్గడ్ నుండి సూరారం వెళ్లే దారిలో ఆర్అండ్ బి రోడ్డు పెద్ద మొత్తంలో కోతకు గురై డ్యామేజ్ కావడం జరిగింది. అయితే ఈ డ్యామేజ్ అయిన రోడ్డుకు రీవిట్మెంట్ గతంలోనే మంజూరు కావడం జరిగింది.కానీ ఇక్కడ రివిట్మెంట్ మరమ్మత్తులు చేయడం వలన మరల కోతకు గురయ్యే ప్రమాదం ఉంది. కావున ప్రొటెక్షన్ వాల్ నిర్మించి సిసి రోడ్ నిర్మించుటకు గాను రీఎస్టిమేషన్స్ తయారు చేసి యుద్ధ ప్రాతిపదికన ప్రపోసల్స్ పంపించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, తహసీల్దార్ స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు తాటి కాయల వరుణ్,రాజ్ కుమార్,ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య,ఇల్లందుల స్రవంతి మొగిలి,గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.





# వర్షంతో మాకేంటి.. ఆడుతూ పాడుతూ పనిచేస్తున్న రైతులు

**నారాయణఖేడ్‌విశాలభారతి:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దాదాపు అందరూ ఇండ్లకి పరిమితం కాగా, అదే జోరు వానలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండలం బాచేపల్లి రైతన్నలు మాత్రం శుక్రవారం సాయంత్రం వర్షంతో మాకేంటి అని ఆడుతూ పాడుతూ వరి నాట్లు వేశారు. రైతులు జోరు వానలోనూ పొలం పనులను ఆడుతూ పాడుతూ పని చేయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

**నడిగూడెం విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చేందుకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కృషి చేయాలని ప్రజా సంఘాల మండల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం సమ్మె చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికులలో అత్యధికు లు దళితులు పేద బలహీన వర్గాలకు చెందినవారు ఉన్నారని. వాళ్లు ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నారని వారి కష్టాలను గుర్తించి వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి త్వరగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు చిమట నాగరాజు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






# ఏటీఎం చోరికి యత్నించిన దుండగులు

- చోరీ యత్నం విఫలం అవడంతో పరారైన దుండగులు
- సెక్యూరిటీ అలారం మోగడంతో పరార్

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల పట్టణంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం లో నగదు చోరికి దుండగులు విఫల ప్రయత్నం చేశారు. శుక్రవారం తెల్లవారు జామున 3గం.ల ప్రాంతంలో బ్యాంక్ ప్రక్కన ఉన్న ఏటీఎం లో దుండగులు గ్యాస్ కట్టర్ తో ఏటీఎం ను కట్ చేసి నగదు చోరీ చేయడానికి విఫలయత్నం చేశారు. సీసీ కెమెరాల్లో కనబడకుండా మాస్కులు ధరించి చోరీకి యత్నించారు. ప్రయత్నాలు ఫలించకపోవడం అలాగే సెక్యూరిటీ అలారం మోగటంతో దుండగులు పరారయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. బ్యాంకు మేనేజర్ సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం మెండివైఖరి వీడాలి

**శాలిగౌరారంవిశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి వీడాలని గ్రామపంచాయతీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె మండల కేంద్రంలో 16వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- దొంతగాని శ్రీనివాస్.
- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు.

**నడిగూడెంవిశాలభారతి:** మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొంతగాని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న 16వ రోజు నిరహార దీక్షకు పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం సమ్మెను విరమింప చేసే విషయంలో చర్యలు చేపట్టక పోవడం సోషనీయమన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను అభినందించారు. డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపల్లి సీతయ్య, నాయకులు దేవరంగుల వీరన్న, బూరుగడ్డ థామస్,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కోదాడవిశాలభారతి:** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోరారు. కోదాడ క్యాంప్ కార్యాలయంలో బ్లాక్, మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి క్షేత్రస్థాయి నుండి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్, వార్డు, గ్రామ, మండల, బ్లాక్, నియోజకవర్గ స్థాయిలో పూర్తి స్థాయిలో మహిళా కమిటీలు యుద్ధ ప్రాతిపదికన వేయాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు.

# హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తివేత

- ఒక్క అడుగు మేర రెండు గేట్లు ఎత్తివేత.
- భారీ వర్షా ల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.



**విశాలభారతిగండిపేట్:** ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.

భారీ వర్షాలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం జంట జలాశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లు పూర్తిగా నిండాయి. పై నుంచి వరద వస్తుండటంతో. శుక్రవారం సాయంత్రం హిమాయత్ సాగర్ రెండు గేట్లు ఎత్తి కిందకు నీళ్లు విడుదల చేశారు. అధికారులు గేట్ నెంబర్ 5, గేట్ నెంబర్ 10ను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓపెన్ చేశారు. రెండు గేట్లను ఒక్క అడుగు మేరకు పైకి ఎత్తి. నీటికి కిందకు వదులుతున్నారు. హిమాయత్ సాగర్ లోకి వరద పెరిగితే మరింత గేట్లు ఓపెన్ చేస్తామని అధికారులు తెలిపారు. హిమాయత్ సాగర్ గేట్లు తెరిచి. మూసీ నదిలోకి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మరో నాలుగు, ఐదు రోజులు ఇలాగే విధంగా కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ లోకి ఇన్ ఫ్లో 12 వందల క్యూసెక్కులుగా ఉండగా.రెండు గేట్ల నుంచి ఔట్ ఫ్లో 700 క్యూసెక్కులుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ గేట్లు ఓపెన్ చేసిన విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో చూడటానికి తరలి వస్తున్నారు. నిండు కుండలా ఉన్న హిమాయత్ సాగర్ చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్ కార్పొరేటర్లు ముద్దాం రాము, సాగర్ గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు అంతారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు, జ్వరాల పట్ల అప్రమత్తత అవసరం

- పాములు, తేళ్లు బయటకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలి
- కాచి వడగట్టిన నీటిని మాత్రమే తాగాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జీ అధికారి డా.హర్షవర్ధన్



**సూర్యాపేటవిశాలభారతి:** వర్షాల కారణంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించి సమస్యలు ఉన్నవారు జిల్లాలో 9908595187 నంబర్ ను సంప్రదించాలన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 040 24651119 కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదని, భారీ వర్షం కురుస్తున్నప్పుడు అత్యవసరమైతే మాత్రమే బయటికి వెళ్లాలని సూచించారు. వాహనాలు నడిపేవారు రోడ్లపై నీరు ,బురద ఉన్నట్లయితే తగు జాగ్రత్త వహించాలని, అవసరం అయినవారు 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాలలో ఉన్నవారు ఏదైనా ప్రదేశాలకి వెళ్లవలసి వస్తే ఇంట్లో గ్యాస్ సిలిండర్, ఎలక్ట్రికల్ సామాన్లు ఆఫ్ చేసుకోవాలని, డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణీ స్త్రీలు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నట్లయితే ఆసుపత్రులకు దగ్గరగా ఉండే ప్రదేశాలలో కానీ, ఆసుపత్రిలోకి గాని వెళ్లాలని, అవసరం అయిన వారు అమ్మఒడి 102 వాహన సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. కీటక జనిత వ్యాధులు రాకుండా అప్రమత్తత వహించాలని, పాములు ,తేళ్లు బయటికి వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్త వహించాలని సూచించారు.

ప్రజలు చేతులని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి వడగట్టిన మంచినీటినే తాగాలని, తాజా కూరగాయలనే వండుకోవాలని, స్కూళ్లకు సెలవులు ప్రకటించినప్పటికీ, హాస్టల్లో విద్యార్థులకు తాజా ఆహారాన్ని అందజేయాలని, ఆరుబయట మల మూత్ర విసర్జన చేయరాదని, మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అంటువ్యాధులు, రోగాలు, విష జ్వరాలు రాకుండా సన్నద్ధంగా ఉందని, ప్రజలందరూ వర్షాలు తగ్గిన తర్వాత కూడా జాగ్రత్తగా ఉండాలని డయేరియా మరియు మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, అన్ని పల్లె దవఖానాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, గ్లూకోస్ తగినన్ని పాము కాటు విరుగుడు వ్యాక్సిన్, తేలుకాటుకి చికిత్స మందులు తగినన్ని అందుబాటులో ఉన్నాయని, ఆరోగ్యశాఖ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉండాలని సూచించారు.



# నిజామాబాద్ ఎంపీని కలిసిన కోణం విట్టల్

**నారాయణఖేడ్విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట బిజెపి మండల అధ్యక్షులు కోణం విట్టల్ శుక్రవారం కలిశారు. బిజెపి స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా కోణం విట్టల్ ఎంపీ అరవింద్ తో కలిసి నియోజకవర్గ పలు అంశాలు, రాబోయే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చర్చించుకున్నట్లు తెలిపారు.



# నకిరేకల్ మున్సిపాలిటీని మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే చిరుమర్తి**

**నకిరేకల్విశాలభారతి:** నకిరేకల్ ను మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతానని, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని 15,16 వ వార్డులలో పర్యటించి వార్డు ప్రజలతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులో సీసీ రోడ్డు లేని చోట తొందర్లోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం రజకుల కులస్తులకు కమ్యూనిటీ హాల్ మరియు మోడ్రన్ దోబీ ఘాట్ నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థుల తో మాట్లాడి భోజన వసతి గురించి తెలుసుకున్నారు. పట్టణానికి చెందిన ధనమ్మ గారి భర్త అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి రూ.5 వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు వేద హోదాలలో ఉన్న నాయకులు తదితరులు ఉన్నారు.

# మణిపూర్ లో హింసకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్**



**మోతెవిశాలభారతి:** మణిపూర్ లో హింసకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో కుకి మహిళలను వివస్త్రను చేసి లైంగిక దాడి జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి అత్యాచారాన్ని చేసి హత్య చేసినఇద్దరిపై వెంటనేకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితి లు నెలకొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. మణిపూర్ రాష్ట్రంలో పరిస్థితిని అదుపు చేయడంలో బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మణిపూర్ పరిస్థితిల పై వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి కూడా దేశ ప్రధానికి ఇన్ని రోజులు సమయం పట్టిందా అనిప్రశ్నించారు. చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి మీరు చర్యలు తీసుకుంటారా లేక మమ్మల్ని తీసుకోమంటారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి తలెత్తిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరన్ సింగ్ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మాత్రం తాత్సారం చేసిన ఈ పరిణామాలదుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాల పై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగినదుర్మార్గానికి దేశ ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించాలని విమర్శించారు. వెంటనే మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని నాగులకు, కుకి గిరిజనులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై విచారణ చేపట్టాలని కోరారు. అల్లర్లకు గురైన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మొత్తం ఘటనపై సిట్టింగ్ జరిగితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధికి నోచుకోని తండాలు

**-డాక్టర్ అంజి యాదవ్**



**మోతెవిశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత తండాలను పంచాయతీలుగా ప్రకటించిన అభివృద్ధికి నోచుకోవటం లేదని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని హుస్సేనబాద్ మేకల పాటితండ రామాపురం తండ బర్కచర్ల సర్వారం కూడలి రాముని తండ రాయ్ కుంట తండ రంగాపురం తండ గ్రామాలలో 6 రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత తండాలను పంచాయతీలుగా ప్రకటించారు కాని అభివృద్ధిని మాత్రం మరిచారని అన్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు కుంటలు కాలువలు పొంగి రోడ్లపై నీరు ప్రవహిస్తుంది తండాల ప్రజలు నిత్యావసరాలకు ఆ రోడ్ల దాటాలంటే ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని రోడ్లు దాటడం కష్టం గా ఉన్నదని నేడు పరిస్థితి మండలంలో కనిపిస్తుందని అన్నారు తండాలలో రోడ్లు డ్రైనేజ్ నిత్యవసర సమస్యలు పరిష్కరించడంలో అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పూర్తిగా విఫలం చెందాలని ఎద్దేవా చేశారు. గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు ఉండాలలో మంచి ఆదరణ ఆప్యాయత అనురాగాలు మాకు లభిస్తున్నాయని యువత కూడా నియోజకవర్గంలో కొత్తతనాన్ని కోరుకుంటున్నారు అని అన్నారు రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు నవీన్ కతిమాల వెంకన్న మాలోవత్ బాలు బండి గోపి జగ్య బాణావత్ రాజా సాయి సంతోష్ గోపి సునీత రమణి నవీన్,అభినవ్ పవన్ నందు చంటి పాల్గొన్నారు.




# సూర్యాపేట పురపాలికకు నిధుల వరద

- 30 కోట్లు విడుదల చేస్తూ తాజా ఉత్తర్వులు
- మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అంతర్గత రహదారులు,డ్రైనేజీలు, బ్రిడ్జిలతో పాటు పార్కుల ఏర్పాటు
- ఇప్పటి వరకు విడుదలైన నిధులు 1390 కోట్లు పట్టణ ప్రగతి పై మంత్రి జగదీష్ రెడ్డి మార్క్

**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట పురపాలికకు నిధుల వరద పారుతోంది. తాజాగా 30 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకు 1390 కోట్లతో పట్టణాభివృద్ధి చేపట్టిన సూర్యాపేట పురపాలికకు తాజాగా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకై 30 కోట్లు విడుదల చేయించిన స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పట్టణాభివృద్ధి పై తనదైన మార్క్ వేసుకున్నారు.తాజాగా విడుదలైన నిధులతో పట్టణంలోనీ అంతర్గత రహదారులు, మారుమూల ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణాలు ,కల్వర్టులతో పాటు బ్రిడ్జిల నిర్మాణాలు ,పార్కుల ఏర్పాట్లకై వ్యయం చేయనున్నారు. కాగా సూర్యపేట పట్టణ సుందరీకరణతో పాటు పట్టణాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా మున్సిపాలిటీ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో నిధులు మంజూరు చేయించడం మంత్రి జగదీష్ రెడ్డికే చెల్లిందని మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సూర్యపేట పురపాలికకు తాజాగా 30 కోట్లు మంజూరు చేయించినందుకు గాను మంత్రి జగదీష్ రెడ్డికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్,పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారకరామారావులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# హార్టికల్చర్ హబ్ గా సూర్యాపేట జిల్లాను మార్చాలి

- రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను వేసే విధంగా ఉద్యానవన శాఖ అధికారులు అవగాహన పరచాలి.
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలంలో మాధవరం గ్రామానికి చెందిన రైతు వేమూరి సురేష్ నూతనంగా నాటిన ఆయిల్ ఫామ్ తోటను క్షేత్ర సందర్శన చేసి మాట్లాడుతూ హార్టికల్చర్ హబ్ గా సూర్యాపేట జిల్లాని మార్చాలని, ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం ఇచ్చే పామాయిల్ తోటలు పెంచాలని రైతులకు, అధికారులకు సూచించారు అందుకు కావలసిన పూర్తి సహకారం జిల్లా పరిపాలన యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 2450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ సంవత్సరానికి గాను 9800 ఎకరాలు పామాయిల్ సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. క్రొత్తగా వేస్తున్న తోటల్లో పత్తి,మిర్చి, కూరగాయలు అంతర పంటలుగా సాగు చేస్తున్నారని వీటి వల్ల కూడా రైతుకు కొంత ఆదాయం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం కేటాయించిన లక్ష్యానికి గాను కావలసిన సుమారు 6 లక్షల మొక్కలు మన జిల్లాలో రెండు నర్సరీలలో సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సంవత్సరానికి గాను 500 ఎకరాల్లో ఇప్పటికీ నాటు పెట్టడం జరిగిందని అలాగే 1785 ఎకరాల్లో 401 మంది రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలియజేశారు. మాదారం గ్రామంలో పామాయిల్ తోటలు, నర్సరీలు ఆయన పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. బిందు సేద్యం పైన రాయితీ, పామాయిల్ మొక్కలపైన రాయితీ మరియు నాలుగు సంవత్సరాల వరకు యాజమాన్యపు ఖర్చులకు ఇచ్చే రాయితీలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి శ్రీధర్ గౌడ్, ఉద్యాన శాఖ అధికారి శ్రీకన్న జగన్, పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ డి సుధాకర్, వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే భగత్

**హాలియావిశాలభారతి:** దివంగత వేద సాయిచంద్ సతీమణి వేద రజిని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా వారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్, దాసోజు శ్రవణ్ లతో కలిసి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## మణిపూర్ లో మహిళలకు రక్షణ ఏది..?

- **నగ్నంగా ఊరేగించిన నిందితులను వెంటనే ఉరి తీయాలి.**
- **ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజ రమాదేవి డిమాండ్.**

**భద్రాచలంవిశాలభారతి:** మణిపూర్ లో మహిళలకు, ఆదివాసి మహిళలకు నగ్నంగా ఊరేగించిన నిందితులను తక్షణమే ఉరితీయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా నాయకురాలు కుంజా రమాదేవి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసి రాష్ట్రనాయకురాలు కుంజా రమాదేవి మాట్లాడుతూ మణిపూర్ లో రోజురోజుకి ఆదివాసి తెగలపై జరుగుతున్న హింసకాండను విడనాడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు.గత కొంతకాలంగా మణిపూర్ లో జరుగుతున్న హింసకాండపై కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోదీ స్పందించకపోవడం వల్లనే ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన 140 కోట్ల మంది భారతీయులను సిగ్గుపడేలా చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళలకు ఆదివాసి మహిళలకు రక్షణ కల్పించాలి. మరియు సాంప్రదాయక ఆదివాసీల మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు.



## మండలంలో సర్వసభ్య సమావేశం

**అనంతగిరి విశాలభారతి:** మండల కేంద్రంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని ముందస్తుగా సమాచారం అందించడం జరిగింది. పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. స్థానిక ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన తూతూ మంత్రంగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ మిషన్ భగీరథ ,విద్యాశాఖల పట్ల ఉన్న సమస్యలపై ప్రశ్నించారు. నూతనంగా నిర్మించబోయే పాఠశాల భవనాలు పూర్తి చేయాలని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కోరారు. ఇదిలా ఉండగా ప్రజా ప్రతినిధి స్థానంలో లేని సర్పంచ్ భర్త ఈ సమావేశంలో పలు సమస్యలు లేవనెత్తడం అధికారులను ప్రశ్నించడం ప్రశ్నార్థకంగా ఉంది. అధికార పార్టీ గ్రామ సర్పంచ్ గా చలామణి అవుతున్న మందడి వీరమ్మ భర్త రంగారెడ్డి ప్రభుత్వం పై 24 గంటల కరెంటు సరఫరా పై ప్రశ్నించారు. 24 గంటల కరెంటు రైతులకు ఎక్కడ అందుతుందని అధికార పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని ప్రశ్నించారు. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వంలోనూ టిఆర్ఎస్ ప్రభుత్వం లోను పూర్తిస్థాయిలో 24 గంటల పాటు విద్యుత్ అందడం లేదనే విషయాన్ని ప్రస్తావించడం విశేషం. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధరావత్ రామ, ఎంపీడీవో విజయలక్ష్మి ,ప్రత్యేక అధికారి శశాంక్, ఎంపీ ఓ పాల్గొన్నారు.

## ప్రతి పౌర్ణమికి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

- **జులై 31న సూర్యాపేట నుండి బస్సు ప్రారంభం**
- **సూర్యాపేట పట్టణ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు**
- **టిఎస్ ఆర్ టి సి సూర్యాపేట డీఎం డి.సురేందర్**



**సూర్యాపేటవిశాలభారతి:** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల గిరి ప్రదక్షిణకు వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి సూర్యాపేట డిపో నుండి స్పెషల్ బస్సును ఏర్పాటు చేసినట్లు టీఎస్ఆర్టీసీ సూర్యాపేట డీఎం డి.సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని జులై 31న సోమవారం ఉదయం 7 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ బయలుదేరుతుందని తెలిపారు.మొదటగా కాణిపాకంలోని గణనాథుని దర్శనం అనంతరం అదే రోజు రాత్రికి 11 గంటలకు అరుణాచలంకు బస్ చేరుకుంటుందని చెప్పారు.మంగళవారం తెల్లవారుజామున గిరి ప్రదక్షిణ, మధ్యాహ్నం తిరువన్నామలై నవ శివ లింగాల దర్శనం ఉంటుందన్నారు. అనంతరం గోల్డెన్ టెంపుల్ కు చేరుకొని అక్కడ దర్శనానంతరం రాత్రి 7 గంటల సమయంలో తిరుగుప్రయాణమై మరుసటి రోజు ఆగష్టు 2న బుధవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట చేరుకోనున్నట్లు తెలిపారు.టిక్కెట్ ధర ఒక్కరికి రూ.3500గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక నుండి ప్రతి పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్ నడుపనున్నట్లు తెలిపారు. ప్రతి పౌర్ణమికి పది రోజులు ముందుగానే ఆన్లైన్ లో అరుణాచల గిరి ప్రదక్షణకు బస్సు టికెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. టీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ సందర్శించి ముందస్తు రిజర్వేషన్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ తో పాటు జిల్లా కేంద్రాల నుంచి కూడా ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నట్లు తెలిపారు. యాత్ర బస్ బుకింగ్ కొరకు ఇంచార్జ్ ఏకాంబరము 7382836177, అసిస్టెంట్ మేనేజర్ 9032153066, డిపో మేనేజరు 9959226306 సెల్ నెంబర్ లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## వామపక్ష విద్యార్థుల ఆధ్వర్యంలో డి.ఈ.ఓ ఆఫీస్ ముట్టడి ఉద్రిక్తం

- **కలెక్టర్ చెప్పిన శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయని డిఈఓ, ఏడి**
- **డిఈఓ అశోక్, ఏడి శైలజలను వెంటనే సస్పెండ్ చేసి ,శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి**
- **వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు**




**సూర్యాపేట-విశాలభారతి:** శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు, ఎస్. ఎఫ్. ఐ, ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో ఆఫీస్ ముట్టడి నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడతూ గత 11 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ డే లో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని అన్నారు. కలెక్టర్ ఎంక్వయిరీ చేసి పాఠశాలను సీజ్ చేయాలని అన్నారు. కానీ డి ఈఓ, ఏడి ఇద్దరు కలిసి కుమ్మక్కై సరైన విచారణ జరపకుండా తాత్సర్యం చేస్తూ, ముడుపులు తీసుకొని అక్రమాలకుపాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలను డీఈఓ ఎందుకు తుంగలో తొక్కుతున్నారు అని అన్నారు. పాఠశాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాలు అమ్మతూ , షూస్, టై బెల్టులు, డ్రస్సుల పేరు మీద వేలాది రూపాయలను పిల్లలనుంచి గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులకు దరఖాస్తు చేసి దండం పెట్టినా కూడా పట్టించుకోవడంలేదని, ధర్నాలను పోలీసుల చేత అడ్డుకొని అక్రమ కేసులు పెడుతున్నారు. నిజాలను నిర్భయంగా మాట్లాడుతుంటే కేసులు పెట్టడం సరైనది కాదని వెంటనే డిఈఓ, ఏడి లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక విద్యుత్ శాఖ మంత్రి స్పందించి డీఈవో పై చర్యలు తీసుకోనీ, శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసి పిల్లలకు న్యాయం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, దూధిపాల ప్రవీణ్, మహేష్ మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్, సుమన్,నాని, మహేష్ వినయ్,ఉజ్వల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ,యశ్వంత్, మున్నా , తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

**ఎంపీపీ వెంకటేశ్వర్లు**

**గుర్రంపోడు విశాలభారతి:** గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి నాగమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కును ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో అండగా ఉంటుందని పేదల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య,రైతు సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, బైరు బలరాం,పోచంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోలేని ముత్యాలు,మేడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీల అర్ధ నగ్న ప్రదర్శన

- **16వ రోజు కొనసాగుతున్న సమ్మె**
- **గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర**

మోతె విశాలభారతి: గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా 16వ రోజు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు అర్ధ నగ్నంగా ఒంటి కాలిపై మోతె మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రవి చంద్ర మాట్లాడుతూ కార్మికులకు 19500 రూపాయలు వేతనాలు ఇవ్వాలని కేటగిరీ వైజ్ గా జీతాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా 50లక్షలు ఇవ్వాలని, అందరికి గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని, సవంత్సరానికి రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనే ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారని తెలియజేశారు.కార్మికులు ఇతర ఉద్యోగులకు జీతాలు పెంచి కంటి తుడుపు 1000 ఇస్తామని చెప్పటం అన్యాయం అన్నారు.... రాష్ట్రం లో అందరికంటే ఎక్కువగా సమయ పాలన లేకుండా పని చేసేది గ్రామ పంచాయితీ కార్మికులేనని అందరూ పేదలు, దళిత గిరిజన పేద లేనని వారితో కష్టం చేయించుకొని ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మిస్తున్న సపాయి కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదనిమల్టీ పర్పస్ విధానం వల్ల అనేక మంది గ్రామ పంచాయితీ కార్మికులు చనిపోతున్నారని వెంటనే రద్దు చేయాలని డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అయితబోయిన పరశురాములు, జలగంతిరపయ్య, నాగరాజు సక్క లక్ష్మీనారాయణ, అకుల్ వెంకటేష్ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ పోరాట ఫలితమే స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం



**జఫర్ గడ్ విశాలభారతి:** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని ఇటీవల ధర్నా చేయడం జరిగింది. ధర్నా పోరాట ఫలితము శుక్రవారం స్పెషల్ డాక్టర్లను నియమించినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలియజేశారు.శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్త సమావేశంలో మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి నందుకు అధికారులకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మరింత మెరుగైన సేవలు ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించాలని కోరారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్,జనరల్ ఫిజీషియన్,అనిస్తియా, పెడాటికల్,జనరల్ సర్జన్ డాక్టర్ నియమించడం జరిగింది.ప్రజలందరూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.స్పెషలిస్ట్ డాక్టర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యాతం సమ్మయ్య,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్,డివైఎఫ్ఐ నాయకులు కాట శీను పాల్గొన్నారు.

## భర్తను సర్పంచ్ చేసిన ఎంపీడీవో



**అనంతగిరివిశాలభారతి:** మండల పరిధిలోని త్రిపురాం గ్రామానికి చెందిన మందడి వీరమ్మ గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కాబడింది. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎంపీడీవో విజయ సర్పంచ్ భర్త అయిన రంగారెడ్డిని సమావేశంలో మాట్లాడుతున్న నేపథ్యంలో అతన్ని సర్పంచ్ గారు అంటూ సంబోధించడం ఆశ్చర్యం. గ్రామానికి సంబంధించిన సమస్యలకు గ్రామ సర్పంచ్ మాట్లాడకపోగా తన భర్త రంగారెడ్డి పలు సమస్యలను లేవనెత్తి ఎంపీడీవోతో మాట్లాడుతుండగా కూర్చుండి సర్పంచ్ గారు అంటూ ఒక అధికారి సంబోధించడం చర్చనీయాంసంగా మారింది. భర్తని సర్పంచ్ గా ప్రభుత్వ అధికారి ఆమోదించినట్లుగా పలు అనుమానాలు వెలువెత్తుతున్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి గా ఉన్న కేటీఆర్ మాట్లాడుతూ భార్య సర్పంచ్ గా ఉంటే భర్త పెత్తనం దారుగా ఉండకూడదని ఎవరి హో దానివారే నిర్వర్తించాలని ప్రకటించిన విషయం ఒక ప్రభుత్వ అధికారి మర్చిపోయి ఇలా సంబోధించడం చర్చనేయాంశంగా మారింది.
ఈ విషయంపై స్థానిక ఎంపీడీవో వివరణ కోరగా ఆమె స్పందిస్తూ సమావేశంలో సర్పంచ్ భర్తను మాట్లాడనివ్వలేదని మాట్లాడే క్రమంలో మైకుని లాక్కున్నామని అలాంటిదేమీ జరగలేదని చెప్పుకొచ్చారు.

## విజయ్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం

**గౌడ జన హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్**



మోతెవిశాలభారతి: గౌడ హాస్టల్ డైరెక్టర్ గా ఏక్రీవంగా ఎన్నిక కావడం తో గౌడ జన హక్కుల సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ మూడు సంవత్సరాల కాలంలో గౌడ హాస్టల్ లో గౌడ్ ల అభివృద్ధి కి ఆర్థికంగా సహకారం అందించి గౌడ కులస్తులను ఉన్నత లక్ష్యం వైపు నడిపించాలని కోరారు గౌడ జన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా కమిటీ నాయకుల అభినందనలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షులు నారాయణ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి విజయ్ గౌడ్ కార్యదర్శులు దంతూరి సోమన్న గౌడ్ కారింగుల శ్రీనివాస్ గౌడ్ శిగ జానయ్య గౌడ్ తోనుకూనురి అశోక్ గౌడ్ జలగం మల్లేష్గౌడ్ సతీష్గౌడ్ సీతారాములు గౌడ్ కేసని వేంకన్న గౌడ్ శిగ వేంకన్న గౌడ్ తండు మహేష్ గౌడ్ గునగంటి శ్రీనివాస్ గౌడ్ శిగ కిశోర్ గౌడ్ తదతరులు ఉన్నారు.




## మణిపూర్ దుర్మార్గానికి ప్రధానమంత్రి బాధ్యత వహించాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్**

**నడిగూడెంవిశాలభారతి:** మణిపూర్ మారణకాండకు ప్రధానమంత్రి నైతిక బాధ్యత వహించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో మణిపూర్ లో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వ వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గత రెండు నెలల నుండి హింస చెలరేగి వందల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఒక మహిళను నగ్నంగా ఊరేగించి హింసించి అత్యాచారం చేసిన వారిని కాపాడటం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అన్నారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక నీరో చక్రవర్తిలా ప్రవర్తిస్తున్నారని. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్రం సమస్య పరిష్కరించ కుండ ప్రపంచ దేశాలు తిరుగుతూ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కాకుండా, జాతుల మధ్య వైరం సృష్టిస్తుందని ప్రపంచ దేశాల ముందు మన భారతదేశం ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని అన్నారు. అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, ఘటనపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలిపిన, దేశం మొత్తం ఘటనపై స్పందిస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూర్ అల్లర్లను అరికట్టాలని అక్కడ శాంతి నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షుడు జమ్మి ఎల్లయ్య, నాయకులు కాసాని రాంబాబు కొరట్ల బ్రహ్మయ్య వినోద్ బొడ్డు సిద్దు కోటి సైదులు, లింగయ్య, అంజి పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించే అవకాశం ఇవ్వండి

**- గ్రామ సర్పంచ్ లు**



**అనంతగిరి విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ఎస్టి ,బీసీ కులానికి చెందిన వారి అభివృద్ధికై వారి ఆర్థిక అభివృద్ధి నిమిత్తం లోన్లు ప్రభుత్వ లోన్ మంజూరు చేసిన విషయం విధితమే . ఈ నేపథ్యంలో అర్హులు కాకుండా అనర్హులను లబ్ధిదారులుగా చేయడం సరికాదని అమీనాబాద్, శాంతినగర్, త్రిపురారం గ్రామాల సర్పంచులు, వైస్ ఎంపీపీ రామ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విడుదలైన ఎస్టీ బీసీలలో విషయంలో సర్పంచుల ప్రమేయం లేకుండా అర్హులను గుర్తించడం ఏమిటని వారి ప్రశ్నించారు. కేవలం అధికార పార్టీల జెండాలు మోసిన వారిని అనుచరులుగా ఉన్న వ్యక్తులను అర్హులను చేయడం అమానుషం అని అన్నారు. లోను విషయంలో అర్హులను గుర్తించే క్రమంలో గ్రామ సర్పంచ్ లకు స్థానం కల్పించాలని స్థానికంగా ఉన్న తమకి పేద కుటుంబాలను గుర్తించి అర్హులుగా చేయడానికి అవకాశం కల్పించాలని వారు కోరారు. ప్రతి గ్రామానికి కేటాయించిన లోన్ల మంజూరులో ఒకటి లేదా రెండు లోన్లను తమకు అప్పగించి అర్హులైన పేదలకు ఇప్పించే విధంగా కృషి చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని సర్పంచులు కోరారు.



# 'కల్కి 2989 AD' స్పెల్ బైండింగ్ గ్లింప్స్ విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వారి ప్రతిష్టాత్మకమైన చిత్రానికి అఫీషియల్ గా 'కల్కి 2898 AD' అని పేరుని ఖరారు చేసి అద్భుతమైన గ్లింప్స్ తో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాటిక్ మాస్టర్ పీస్ సైన్స్ ఫిక్షన్, అపూర్వమైన స్టోరీ టెల్లింగ్ కలయికగా కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తోంది. ప్రతిష్టాత్మక శాన్ డియాగో కామిక్‌కాన్ (SDCC)లో 'కల్కి2898AD' ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. సినిమా విజన్ కాన్సెప్ట్, స్పెల్‌బైండింగ్ విజువల్స్‌తో ప్రేక్షకులను ఆకర్షించింది. కొత్త టైటిల్ చిత్రం సారాంశాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రేమికుల్లో క్యూరియాసిటీని, ఉత్సాహాన్ని క్రియేట్ చేస్తోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న కల్కి2898AD ఇండియన్ సినిమాలో మునుపెన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది. సినిమా 2898 AD ఫ్యూచర్ లో సెట్ చేయబడింది. అద్భుతమైన కథాంశం, ఫ్యూచరిస్టిక్ అంశాల కలయికలో అసమానమైన, అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది. వైజయంతీ మూవీస్ నిర్మాత సి అశ్వని దత్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన చిత్రంలో ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని నటిస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ కామిక్‌కాన్‌లో పాల్గొన్న మొట్టమొదటి ఇండియన్ సినిమాగా కల్కి 2989 AD చరిత్ర సృష్టించింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో ప్రభాస్, కమల్ హాసన్, తో పాటు దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాత సి అశ్వనీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ చలసాని వేదికపైకి అడుగుపెట్టినప్పుడు ప్రేక్షకులు కరతాళధ్వనులతో ఘన స్వాగతం పలుకుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత భారీ తారాగణం గురించి అడిగిన ప్రశ్నకు దర్శకుడు నాగ్ అశ్విన్ సమాధానం చెబుతూ, "ఒక అద్భుతమైన కథ చెప్పాలనే వారి ప్రేమ మా అందరినీ ఒకచోట చేర్చింది. నేను సైన్స్ ఫిక్షన్, పురాణాలను ఇష్టపడతాను. మహాభారతం, స్టార్ వార్స్ రెండింటి చూస్తూ వింటూ పెరిగాను. ఈ రెండు ప్రపంచాలను కలిపే ఒక సినిమా చేయడం గొప్పగా అనిపించింది, అలా 'కల్కి 2989 AD' పుట్టింది'' అన్నారు. కల్కి 2898 AD చుట్టూ బజ్ పెరుగుతూనే ఉంది, మరిన్ని అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో మేము ఖచ్చితంగా చెప్పగల ఒక విషయం ఏమిటంటే.. వైజయంతీ మూవీస్ ఈ గ్రౌండ్ బ్రేకింగ్ సైన్స్ ఫిక్షన్ మాస్టర్‌పీస్‌తో స్టోరీ టెల్లింగ్‌ను పునర్నిర్వచించటానికి, ఇండియన్ సినిమా సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై చాటడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం 2024 జనవరి 12న విడుదల కానుంది.



# కె.ఆర్.జి.స్టూడియోస్, టి.వి.ఎఫ్ మోషన్ పిక్చర్స్ కలసి సిద్ధమైన అగ్ర నిర్మాణ సంస్థలు

ప్రముఖ నిర్మాణ సంస్థ కె.ఆర్.జి స్టూడియోస్ 6వ వార్షికోత్సవం సందర్భంగా సంచలన నిర్ణయం తీసుకుంది. మరో అగ్ర నిర్మాణ సంస్థ టి.వి.ఎఫ్.మోషన్ పిక్చర్స్‌తో చేతులు కలిపింది. ఈ రెండు భారీ ప్రొడక్షన్ హౌసెస్ దక్షిణాది భాషలపై ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వీరిద్దరూ భాగస్వామ్యులుగా విలువలతో కూడిన వైవిధ్యమైన సినిమాలను రూపొందించటానికి సిద్ధమయ్యారు. సినీ రంగంలో ఓ సరికొత్త మార్పును తీసుకు రావటానికి కె.ఆర్.జి.స్టూడియోస్ సిద్ధమైంది. అందులో భాగంగా వైవిధ్యమైన కథాంశాలను సిద్ధం చేసి వాటిన పక్కా ప్రణాళికతో సినిమాగా రూపొందించి ప్రేక్షకులకు అందించటమే లక్ష్యంగా పెట్టుకుంది. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటం వల్ల కొత్త ఆలోచనలతో కథలు, సినిమాలు రూపొందుతాయనటంలో సందేహం లేదు. ఈ సందర్భంగా.. కె.ఆర్.జి.స్టూడియోస్ అధినేత కార్తీక్ గౌడ మాట్లాడుతూ ``ఆరేళ్ల క్రితం కన్నడతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లో వైవిధ్యమైన, అర్థవంతమైన సినిమాలను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతో కె.ఆర్.జి.స్టూడియోస్‌ను ప్రారంభిచాం. అందుకోసం స్టోరీ డెవలప్‌మెంట్, ప్రక్కా ప్రణాళికతో దాన్ని అమలు చేయటం, గ్రాండ్‌గా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయటంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటమే మా ఆలోచన. అందుకోసం టి.వి.ఎఫ్ వంటి మరో అగ్ర నిర్మాణ సంస్థతో భాగస్వామ్యం అయ్యాం. మీడియా మరియు ఎంటర్‌టైన్మెంట్‌లో అనుభవజ్ఞుడైన విజయ్ సుబ్రమణ్యం ఈ ప్రయాణంలో భాగమైనందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం`` అన్నారు. టి.వి.ఎఫ్ వ్యవస్థాపకుడు అరుణభ్‌కుమార్ మాట్లాడుతూ ``సినీ రంగంలో వైవిధ్యమైన కథలను ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకుని రావటమే స్ఫూర్తిగా మా ప్రయాణాన్ని ప్రారంభించాం. రత్నన్ ప్రపంచ, గురుదేవ్ హోయశాల వంటి చిత్రాలను నిర్మించిన సంస్థతో చేతులు కలపటంపై చాలా ఆనందంగా ఉంది. డిఫరెంట్ కథాంశాలతో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో సినిమాలను ప్రేక్షకులకు అందిస్తాం`` అన్నారు. టీవీఎఫ్ అధ్యక్షుడు విజయ్ కోషీ మాట్లాడుతూ.. 'మేం నిరంతరం రియలిస్టిక్ సినిమాలు, సహజత్వంతో కూడిన కథలను చెప్పేందుకు ప్రయత్నిస్తుంటాం. ప్రాంతీయ సరిహద్దులను చెరిపి పాన్ ఇండియన్ లెవెల్లో సక్సెస్ అయిన కేఆర్‌జీతో ప్రస్తుతం మేం కలిసి పని చేసేందుకు సిద్ధమయ్యాం. మా రెండు సంస్థలో క్రియేటివిటీ అనేది కామన్‌గా ఉంది. ఇకపై మా రెండు సంస్థలు కలిసి అద్భుతమైన కథలను ప్రేక్షకులకు అందిస్తామ'ని అన్నారు.



# ఈ సినిమాతో సిక్సర్ కొట్టారు బేబీ టీమ్ కు అల్లు అర్జున్ కంగ్రాంట్స్


టాలీవుడ్ లేటెస్ట్ బాక్సాఫీస్ సెన్సేషన్ బేబీ మూవీ కల్ట్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా పాల్గొని సినిమా టీమ్ కు కంగ్రాట్స్ చెప్పారు. ఈ కార్యక్రమానికి అల్లు అర్జున్ రావడం పట్ల సినిమా టీమ్ కృతజ్ఞతను, సంతోషాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ బేబీ సినిమా టోటల్ టీమ్ కు నా కంగ్రాంట్స్ చెబుతున్నా. సినిమాను చించేశారు. 7జీ బృందావన్ కాలనీ, అర్జున్ రెడ్డి లాంటి కొన్ని సినిమాలే ప్రేమలోని బాధను తెలియజేస్తాయి. అలాంటి సినిమాలు తీయడం కష్టం. ఎందుకంటే అలాంటి లవ్ పెయిన్ చూపించే కథలు సులువుగా రావు. మన జీవితంలో చూస్తేనే, అనుభూతి చెందితేనే వస్తాయి. లైఫ్ నుంచి స్ఫూర్తి పొందితేనే బేబీ లాంటి సినిమా తీయగలం. ఒకరోజు బేబీ ఫస్ట్ హాఫ్, మరో రోజు సెకండాఫ్ చూశా. సినిమా పూర్తయ్యాక సిక్సర్ కొట్టారు అనిపించింది. ఈ సినిమా గురించి గంట సేపు చెప్పగలను. ఇందులో చాలా అంశాలు నచ్చాయి. సినిమా రాసిన విధానం, తెరకెక్కించిన విధానం, ఆర్టిస్టుల పర్మార్మెన్సులు ఇలా ప్రతీది ఆకట్టుకుంది. వీళ్ల పర్మార్మెన్స్ చూసి షాక్ అయ్యాను. వారి నటనలో ఎంతో జెన్యూనిటీ ఉంది. చిన్నసినిమాలు థియేటర్ లో ప్రేక్షకులు చూడటం లేదు అనేది అబద్ధం. సినిమా బాగుంటే మీడియా, ప్రేక్షకులు నిజాయతీగా మద్దతు, ప్రేమ ఇస్తారు, అందుకు బేబీ సక్సెస్ నిదర్శనం. ఆనంద్, వైష్ణవి, విరాజ్..ఇలా అందరూ పాత్రల్లో జీవించారు. నాకు పర్సనల్ గా ఇలాంటి కథలు ఇష్టం. అందుకే బేబీ నచ్చిందేమో. ఈ సినిమా మీద ఆనంద్ పెట్టుకున్న నమ్మకమే ఈ సక్సెస్. విరాజ్ చాలా క్యూట్ గా ఉన్నాడు. చాలా బాగా డీసెంట్ నటించాడు. అవార్డుల ఫంక్షన్స్ లో మన హీరోయిన్స్ కనిపించక బాధనిపించేది. ఇవాళ మన తెలుగమ్మాయి వైష్ణవి హిట్ కొట్టడం సంతోషంగా ఉంది. అని చెప్పారు.



# 'భోళా శంకర్' నుంచి 'మిల్కీ బ్యూటీ' సాంగ్ లాంచ్

మెగాస్టార్ చిరంజీవి మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ తో పాటు భోళా మానియా, జామ్ జామ్ జజ్జనక పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం థర్డ్ సింగిల్ 'మిల్కీ బ్యూటీ' పాటని సెన్సేషనల్ కంపోజర్ తమన్ లాంచ్ చేశారు. మహతి స్వర సాగర్ ఈ పాటని లవ్లీ లైవ్లీ మెలోడీగా స్వరపరిచారు. విజయ్ ప్రకాష్, సంజన కల్మంజే కలసి మహతి స్వర సాగర్ ఈ పాటని గ్రేస్ ఫుల్ గా ఆలపించారు. 'సరస్వతి పుత్ర' రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది. ఈ పాటలో చిరంజీవి డాన్స్, స్వాగ్ మెస్మరైజింగా వున్నాయి. మెలోడీ పాటల్లో మెగాస్టార్ డ్యాన్స్ చూడటానికి ప్రేక్షకులు ప్రత్యేకంగా ఎదురుచూస్తుంటారు. ఈ పాటలో మెగా డ్యాన్స్ మూమెంట్స్ కన్నుల పండగలా వున్నాయి. మెగాస్టార్ తో కలసి తమన్నా చేసిన డ్యాన్స్ మూమెంట్స్ కూడా ఆకట్టుకున్నాయి. ఈ పాటలో వారి కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 4న హెబ్బులి




ఎమ్ మోహన శివకుమార్ సమర్పణలో సిఎమ్‌బి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చసుదీప్, అమలా పాల్ జంటగా ఎస్‌కృష్ణ దర్శకత్వలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ "హెబ్బులి". ఈ చిత్రం కన్నడలో విడుదలై విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకోవడమే కాకుండా ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద విజయం సాధించింది.ఈ సినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగిటివ్ రోల్స్ లో కనిపిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 4న గ్రాండ్ గా విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర నిర్మాత సి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. హెబ్బులిలో ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, రొమాంటిక్ యాంగిల్‌తో కూడిన మంచి కమర్షియల్ ఓరియంటేషన్ కంటెంట్ ఉంది.కన్నడలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద తొలి 100 కోట్లు సాధించిన పక్కా కమర్షియల్ మూవీ.అందుకే తెలుగు లో విడుదల చేస్తున్నాను. ఈ సినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగిటివ్ రోల్స్ లో కనిపిస్తున్నారు. ఎ. కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు. సౌండ్‌ట్రాక్ మరియు ఫిల్మ్ స్కోర్‌ను అర్జున్ జన్య స్వరపరిచారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఆగస్ట్ 4న గ్రాండ్ గా తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు వస్తున్న మా "హెబ్బులి" సినిమా చూసిన వారందరికీ కచ్చితంగా నచ్చుతుంది. కాబట్టి ప్రేక్షకులందరూ మా సినిమాను ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.